


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
NATIONAL NEWS CHANNEL
సంపుటి : 06 సంచిక : 26 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 27 - సెప్టెంబర్ - 2025
Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## శ్రీలంక జైలు నుండి నలుగురు కాకినాడ మత్స్యకారులకు విముక్తి



ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు 52 రోజుల నిర్బంధం అనంతరం విజయ వంతంగా స్వదేశం చేరుకు న్నారు. కె. శ్రీను వెంక టేశ్వర్, కర్రినోకరాజ్ బొర్రియా, చంద నాగేశ్వరరావు, బ్రహ్మంరం అనే నలుగురు మత్స్య కారులు రెండో చేతి ట్రాలర్ కొనుగోలు కోసం నాగపట్టణం వెళ్లారు.

## మదర్సాలో అమానుషం: టాయిలెట్‌లో 40 మంది బాలికల బంధీ.. తనిఖీల్లో బయటపడ్డ దారుణం!



- ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో వెలుగుచూసిన ఘటన
- అక్రమ మదర్సాపై తనిఖీలకు వెళ్లిన అధికారులకు షాక్
- టెర్రస్‌పై ఉన్న టాయిలెట్‌లో 40 మంది బాలికల నిర్బంధం
- అధికారులను పైకి వెళ్లకుండా అడ్డుకున్న నిర్వాహకులు

## ట్రంప్‌తో భేటీ తర్వాత... పాక్ ప్రధాని నోట కూడా అదే మాట... భారత్ స్పందన



- భారత్‌తో కాల్పుల విరమణలో ట్రంప్ సాయం చేశారని చెప్పిన పాకిస్థాన్
- ట్రంప్ వాదనను మొదటి నుంచి ఖండిస్తున్న భారత ప్రభుత్వం
- పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారే తమను సంప్రదించారని స్పష్టం చేసిన భారత్

# ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు ఏపీకి

- అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ... శాసనసభలో బిల్లుకు ఆమోదం
- 2025-26 విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
- స్థానిక విద్యార్థులకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణ
- అసెంబ్లీలో రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేశ్
- యూనివర్సిటీ కోసం నామమాత్రపు లీజుపై 55 ఎకరాల భూమి కేటాయింపు



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' ఏర్పాటుకు శాసనసభ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచే మిగతా..2లో

## సభకు డుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది.. ఏపీ అసెంబ్లీలో కొత్త అటెండెన్స్ విధానం



- ఏపీ అసెంబ్లీలో సభ్యుల హాజరుకు ఏఐ టెక్నాలజీ వినియోగం
- ముఖాలను గుర్తించి ఆటోమేటిక్‌గా అటెండెన్స్ నమోదు
- సభ్యుల హాజరు వివరాలు నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు
- పాత పద్ధతిలో రిజిస్టర్‌లో సంతకాలు చేసే విధానానికి స్వస్తి
- ఎమ్మెల్యేలు సభకు డుమ్మా కొట్టకుండా ఉండేందుకే ఈ చర్యలు
- ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో కొనసాగుతున్న కొత్త విధానం

## లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం.. వ్యయం తగ్గించడమే లక్ష్యం!



వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది

భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లు అని, జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతం

రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది.

హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు కాబోతున్నాయి.

హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.

## ఢిల్లీలో ఉన్న మీ బంగ్లా సోదరిని పంపించేయండి... మోదీకి ఒవైసీ ఘాటు కౌంటర్!



- బీహార్ ఎన్నికల వేళ వలసదారుల అంశంపై రాజకీయ వేడి
- బంగ్లాదేశీలున్నారన్న మోదీ ఆరోపణలను తిప్పికొట్టిన ఒవైసీ
- షేక్ హసీనాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు

## 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ...



- తెలంగాణ కుల సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది.
- ఎన్నికలకు 42% రిజర్వేషన్లతో వెళ్లడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం పరిధిలో జరిగే ఎన్నికల్లో ఎవరు జోక్యం చేసుకోకూడదు
- కోర్టులకు వెళ్లి మా నోటికాడి ముద్ద లాక్కోవద్దు: మంత్రి పొన్నం

# భారీ వర్షాలపై సీఎం సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు..

- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు సీఎం
- హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ముఖ్యంగా హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో.. లోతట్టు ప్రాంతాల వారు.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది.. అయితే, రాష్ట్రంలో భారీ వర్షాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు సీఎం.. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు.. ఇక, సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. హైదరాబాద్ లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## రాష్ట్ర హోదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు



- వాంగ్‌చుక్ ప్రకటనలతో లేహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయన్న కేంద్రం
- వాంగ్‌చుక్‌కు చెందిన 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్ రద్దు
- లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్రం చెప్పడాన్ని ఖండించిన వాంగ్‌చుక్

లడఖ్ రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమిస్తున్న కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు కారకుడిగా సోనమ్‌ను పేర్కొంటున్నారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

- బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం
- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద మిగతా..2లో

## ఆకాశంలో ముగిసిన మిగ్-21 శకం.. 62 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు

- 62 ఏళ్ల సేవ తర్వాత వైదొలిగిన మిగ్-21 ఫైటర్ జెట్లు
- చండీగఢ్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం
- చివరి విమానాన్ని నడిపిన ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్
- పాక్ ఎఫ్-16ను కూల్చిన ఘనత మిగ్-21దే



- మిగ్-21 స్థానంలో రానున్న స్వదేశీ తేజస్ విమానాలు
- వేడుకకు హాజరైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# శ్రీలంక జైలు నుండి నలుగురు కాకినాడ మత్స్యకారులకు విముక్తి

మొదటి పేజి తరువాయి

తిరుగు ప్రయాణంలో నావిగేషన్ లోపంతో శ్రీలంక సముద్ర జలాల్లోకి వెళ్ళడంతో, ఆగస్టు 4న శ్రీలంక నౌకాదళం వారిని అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. సెప్టెంబర్ 12న జాఫ్నా సివిల్ కోర్టు వారి విడుదలకు ఆదేశాలు ఇచ్చింది. అయితే అధికారిక ఆలస్యాలు, సమన్వయ లోపాల కారణంగా సెప్టెంబర్ 25 వరకు విడుదల జరగలేదు. ఈ సందర్భంగా జాఫ్నా కాన్సులేట్ నిరంతరం ప్రయత్నాలు చేసినా భారత ఏజెన్సీలతో %ఎశ్రీశ్రీవఅవఎెం% ఎదురయ్యాయి. చివరికి ఎంపీ సానా సతీష్ బాబు జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ సీఎం సూచనల మేరకు ఆంధ్ర భవన్ కమిషనర్ డా. అర్జా శ్రీకాంత్ ద్వారా విషయాన్ని అత్యవసరంగా తీసుకున్నారు. శ్రీకాంత్ స్వయంగా భారత కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి, ప్రిన్సిపల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పంకజ్ వర్మ అత్యవసర చర్యలు తీసుకునేలా చేశారు. శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జే తో సమన్వయం సాధించడంతో, మత్స్యకారులు సెప్టెంబర్ 26 మధ్యాహ్నం 2 గంటలకు విడుదలయ్యారు. తర్వాత వారిని ఇంటర్నేషనల్ మెరిటైమ్ బౌండరీ లైన్ వద్ద భారత కోస్ట్ గార్డ్ స్వీకరించి, సాయంత్రం 6 గంటలకు మాండపం బేస్ సమీపానికి తీసుకువచ్చింది. ప్రస్తుతం వారు కాకినాడకు బయలుదేరారు. ఈ ఘటనలో త్వరిత కాన్సులర్ జోక్యం, కోర్టు ఆదేశాల అమలు, విభాగాల మధ్య సమన్వయం, భారత్-శ్రీలంక కోస్ట్ గార్డ్‌ల మధ్య సహకారం ఎంత కీలకమో మరొకసారి రుజువైంది.

## మదర్సాలో అమానుషం: టాయిలెట్‌లో 40 మంది బాలికల బందీ.. తనిఖీల్లో బయటపడ్డ దారుణం!

ఉత్తరప్రదేశ్‌లో దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్రమంగా నడుపుతున్న ఓ మదర్సాలో తనిఖీలకు వెళ్లిన అధికారులకు దిగ్భ్రాంతికర దృశ్యం ఎదురైంది. టెర్రస్‌పై ఉన్న ఓ మరుగుదొడ్డిలో ఏకంగా 40 మంది బాలికలను బంధించి ఉంచిన అమానుషం బయటపడింది. అధికారుల రాకను గమనించిన నిర్వాహకులు, బాలికలను దాచిపెట్టేందుకు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, బహ్రైచ్ జిల్లా పరిధిలోని పహల్వారా గ్రామంలో మూడంతస్తుల భవనంలో గత మూడేళ్లుగా ఓ మదర్సాను ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, పయాగ్‌పూర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం) అశ్విని కుమార్ పాండే నేతృత్వంలోని బృందం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. తనిఖీ కోసం భవనంలోకి ప్రవేశించిన అధికారులను నిర్వాహకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా పై అంతస్తుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో అనుమానం వచ్చిన అధికారులు, పోలీసుల సహాయంతో పైకి వెళ్లారు. అక్కడ టెర్రస్‌పై ఉన్న ఓ టాయిలెట్‌కు బయట నుంచి తాళం వేసి ఉండటాన్ని గమనించారు. మహిళా పోలీసుల సమక్షంలో ఆ తాళాన్ని పగలగొట్టి చూడగా లోపల ఉన్న దృశ్యం అందరినీ కలచివేసింది. 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న సుమారు 40 మంది బాలికలు భయంతో వణికిపోతూ కనిపించారు. వారిని బయటకు తీసుకురాగా, తీవ్రమైన భయాందోళనతో ఎవరూ మాట్లాడలేకపోయారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎస్డీఎం అశ్విని కుమార్ పాండే స్పందిస్తూ, మదర్సా రిజిస్ట్రేషన్ మరియు దాని చట్టబద్ధతపై నివేదిక ఇవ్వాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖలీద్‌ను ఆదేశించినట్లు చెప్పారు. అయితే, ఈ విషయంపై తమకు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ పోలీస్ అధికారి వివరించారు. ఈ ఘటనపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ం

## ట్రంప్‌తో భేటీ తర్వాత... పాక్ ప్రధాని నోట కూడా అదే మాట... భారత్ స్పందన

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పాత్ర పోషించారని పాకిస్థాన్ చేసిన తాజా ప్రకటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ వాదనను భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పాకిస్థాన్ అభ్యర్థన మేరకే తాము కాల్పుల విరమణకు అంగీకరించామని, ఇందులో మూడో దేశం ప్రమేయం ఏమాత్రం లేదని స్పష్టం చేసింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సయ్యద్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఓవల్ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం పాక్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. "భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు వీలు కల్పించినందుకు ట్రంప్ సాహసోపేతమైన నాయకత్వానికి ప్రధాని ప్రశంసలు తెలిపారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతా సహకారం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని, పాకిస్థాన్‌లో పర్యటించాలని ట్రంప్‌ను ప్రధాని ఆహ్వానించారని తెలిపారు. పాకిస్థాన్ వాదనను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారే తమ డైరెక్టర్-జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ను సంప్రదించారని భారత్ ఎప్పటి నుంచో చెబుతోంది. ఈ విషయంపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల పార్లమెంటులో కూడా స్పష్టత ఇచ్చారు. "అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాకు ఫోన్ చేసి, పాకిస్థానీయులు చర్చ లకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆ తర్వాత పాక్ డీజీఎంఓ మా డీజీఎంఓను సంప్రదించారు. కాల్పుల విరమణ ప్రకటనకు ముందు ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య ఎలాంటి సంభాషణ జరగలేదు" అని జైశంకర్ తేల్చిచెప్పారు.

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యం:

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన ఘటనకు ప్రతీకారంగా భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా హస్తం ఉందని తేలడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్‌లోని ముజఫరాబాద్, కోట్లి, రావల్‌కోట్ సహా మొత్తం 9 ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై 24 క్షిపణులతో కచ్చితమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో రాడార్లు, యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలతో పాటు అత్యంత కీలకమైన అవాక్స్ విమానాన్ని కూడా నేల మీదే ధ్వంసం చేసింది. ఈ భారీ ఆపరేషన్ తర్వాతే పాకిస్థాన్ దిగివచ్చి కాల్పుల విరమణ కోసం చర్చలకు సిద్ధపడిందని భారత వర్గాలు చెబుతున్నాయి. ఉగ్రవాదం ఎక్కడి నుంచి వచ్చినా దాడులు కొనసాగుతాయని, 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.

## ఢిల్లీలో ఉన్న మీ బంగ్లా సోదరిని పంపించేయండి... మోదీకి ఒవైసీ ఘాటు కౌంటర్!

బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. అక్రమ వలసదారుల అంశంపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. రాష్ట్రంలో బంగ్లాదేశీ వలసదారులున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా, వ్యంగ్యంగా స్పందించారు. ఢిల్లీలో నివసిస్తున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. గత వారం పూర్నియాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. బీహార్‌లో, ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో బంగ్లాదేశీ చొరబాటుదారులున్నారని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు వారికి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. ఈ ఆరోపణలకు ఒవైసీ నిన్న తనదైన శైలిలో బదులిచ్చారు. "మోదీ గారూ, బీహార్‌లో గానీ, సీమాంచల్ ప్రాంతంలో గానీ ఎలాంటి బంగ్లాదేశీలు లేరు. కానీ, మీ బంగ్లాదేశ్ సోదరి ఢిల్లీలో ఉన్నారు. ఆమెను బంగ్లాదేశ్‌కు పంపించండి. వీలైతే ఆమెను సీమాంచల్‌కు తీసుకురండి, మేమే ఆమెను బంగ్లాదేశ్‌లో దిగబెడతాం" అంటూ ఒవైసీ చురకలంటించారు. బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి వైదొలిగిన తర్వాత 2024 ఆగస్టు 5న ఢాకా నుంచి వచ్చిన షేక్ హసీనా అప్పటి నుంచి ఢిల్లీలోనే నివసిస్తున్న విషయం తెలిసిందే. ఒవైసీ తన వ్యాఖ్యల్లో పరోక్షంగా ఆమెను ప్రస్తావించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, మైనారిటీల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఎన్నికల్లో పారదర్శకత కోసమే ఈ సవరణ చేస్తున్నామని, ఈ ప్రక్రియలో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఓటర్లుగా నమోదైనట్లు గుర్తించామని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ అంశాన్ని ప్రధాని మోదీ తన ప్రచారంలో బలంగా ప్రస్తావిస్తున్నారు. చొరబాట్ల వల్ల దేశంలో జనాభా సంక్షోభం తలెత్తిందని, ప్రతి ఒక్క చొరబాటుదారుడినీ దేశం నుంచి పంపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ప్రధాని వ్యాఖ్యలను ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఖండించారు. "ఒకవేళ బీహార్‌లో చొరబాటుదారులు ఉన్నారనే అనుకుందాం. మరి కేంద్రంలో 11 ఏళ్లుగా, రాష్ట్రంలో 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న మీరు ఏం చేస్తున్నారు?" అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో, ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో బీహార్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి.

## రాష్ట్ర హోదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు

మొదటి పేజి తరువాయి

యువతను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వాంగ్‌చుక్ చేసిన ప్రకటనల వల్లే లెహ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనపై బెయిలుకు అవకాశం లేని జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అభియోగాలు మోపారు. లడఖ్‌లో జరిగిన అల్లర్లలో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ ఘర్షణలకు కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 24 గంటలు గడవకముందే 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్‌ను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఆ తర్వాత రోజే ఆయన అరెస్టు జరిగింది. మరోవైపు, లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని వాంగ్‌చుక్ ఖండించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తనను బలిపశువును చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసమైన నిర్ణయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు ఏపీకి

మొదటి పేజి తరువాయి

ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో, రాష్ట్రానికి మరిన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఆకర్షించేందుకు వీలుగా నిబంధనలను సరళీకరిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. శుక్రవారం శాసనసభలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు.

అమరావతి కేంద్రంగా న్యాయ విద్య, పరిశోధనలు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు IIULER ను మంజూరు చేయించారు. ఇందుకు శాసనసభ తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి 55 ఎకరాల భూమిని చదరపు మీటర్‌కు రూపాయి నామమాత్రపు లీజుపై కేటాయించామని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం కేవలం న్యాయ విద్యకే పరిమితం కాకుండా, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత స్థాయి పరిశోధనలకు ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే గోవాలో ఇలాంటి సంస్థ విజయవంతంగా నడుస్తోందని, దీని పాలకమండలిలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 20 శాతం సీట్లను స్థానికులకే కేటాయించేలా బిల్లులో నిబంధన పొందుపరిచామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ రావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. "అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించి ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు లభిస్తాయి. ISB తరహాలోనే IIULER కూడా అమరావతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది"



అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అడ్డంకులు దూరం

దీంతో పాటు, రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అడ్డంకిగా మారిన ఓ నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లు'కు కూడా సభ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా ప్రపంచంలోని టాప్-100 గ్లోబల్ వర్సిటీలతో కలిసి జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని అందించాలనే నిబంధన విధించిందని లోకేశ్ పేర్కొన్నారు. అయితే, యూజీసీ నిబంధనల ప్రకారం ఒక కొత్త విశ్వవిద్యాలయం (గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీ) న్యాక్ గుర్తింపు పొందడానికే కనీసం ఆరేళ్లు పడుతుందని, ఈ అనాలోచిత నిబంధన వల్ల రాష్ట్రానికి రావాల్సిన అనేక ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన విమర్శించారు. "ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను ఏపీకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగిస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో పరిశోధనలు పెరగడంతో పాటు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టేందుకు వీలవుతుంది" అని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ మార్పుల ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల నిష్పత్తి (ఎన్‌రోల్‌మెంట్ రేషియో) ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో, నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహించాలన్న ప్రతిపాదనకు కూడా సభ ఆమోదం తెలిపింది.

## సభకు డుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది.. ఏపీ అసెంబ్లీలో కొత్త అటెండెన్స్ విధానం

ఏపీ శాసనసభలో ఇకపై సభ్యులు సభకు డుమ్మా కొట్టడం కుదరదు. హాజరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఎమ్మెల్యేలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఫేషియల్ రికాగ్నిషన్ హాజరు విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ విధానం ద్వారా సభలో సభ్యులు తమ సీట్లలో కూర్చోగానే, వారి ముఖాన్ని గుర్తించి ఆటోమేటిక్‌గా హాజరు నమోదవుతుంది. ఈ హాజరు నివేదిక నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు చేరనుండటం గమనార్హం. హైదరాబాద్‌కు చెందిన ద్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ప్రస్తుతం దీన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. ఈ టెక్నాలజీ కోసం సభలో ప్రత్యేకంగా పాన్, టిల్ట్, జూమ్ (పీటీజెడ్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ముందుగా ప్రతి సభ్యుడి ముఖానికి సంబంధించిన 175 వెక్టార్ పాయింట్లను కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. అనంతరం సభలో ఏర్పాటు చేసిన కెమెరా 180 డిగ్రీల కోణంలో తిరుగుతూ గంటకోసారి సభ్యుల ఫొటోలను తీసి సర్వర్‌కు పంపుతుంది. ఆ ఫొటోలను ముందుగా రికార్డ్ చేసిన డేటాతో సాఫ్ట్‌వేర్ పోల్చి, ఎవరు హాజరయ్యారు, ఎవరు గైర్హాజరయ్యారు అనే జాబితాను క్షణాల్లో సిద్ధం చేస్తుంది. ఇప్పటివరకు సభ్యులు సభా ప్రాంగణం వెలుపల ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు పెడుతున్నారు. అయితే, కొందరు సభ్యులు కేవలం సంతకం పెట్టి సభకు హాజరుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు ఎమ్మెల్యేలు ఇలాగే చేశారని విమర్శలు వచ్చాయి. ఇటీవల సీఎం చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలో సభలో కేవలం 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులంతా తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలని, చర్చల్లో పాల్గొనాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పాత సంతకాల పద్ధతికి స్వస్తి పలికి, ఈ టెక్నాలజీ ఆధారిత హాజరు విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఈ విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఎమ్మెల్యేలు సభా కార్యకలాపాలకు తప్పకుండా హాజరుకావాల్సి ఉంటుంది.

## 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ...



హైదరాబాద్: బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రవీంద్రభారతిలో వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ గారి 130వ జయంతి వేడుకల కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ..మా నాయకుడు రాహుల్ గాంధీ జిత్నే ఆబాది ఉతిని ఇస్తేదారి అని ఎవరితో వారికంత అని సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటున్నారు. తెలంగాణ కుల సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు కూడా వెనుకడుగు వేయకుండా న్యాయపరంగా చట్టపరంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దళితులకు ,గిరిజనులకు రాజ్యాంగపరంగా ఎంత రిజర్వేషన్లు ఉంటే అంత ఇస్తూ ..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి పోతే ముందే కోర్టుకు వెళ్లారు. ఈరోజు, రేపు రిజర్వేషన్లపై జీవో వస్తుంది.. ఎన్నికలకు 42% రిజర్వేషన్లతో వెళ్లడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది. రిజర్వేషన్ లు కాపాడుకునే బాధ్యత మనందరిదీ. 42 శాతం రిజర్వేషన్ల తో ఎన్నికలు జరిగితే రాజ్యాధికార దిశగా మనకు ఉన్నత స్థానాలు కలుగుతాయి. అవకాశం వస్తుంది ఆనాడు తెలంగాణ ఏర్పాటుకు కొంత మంది అడ్డంపడితే ఎలా కొట్లాడి సాధించుకున్నాము.. ఈరోజు రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మనమంతా ఐక్యంగా ఉద్యమించాలి..అని పొన్నం వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిది..కాపాడుకునే బాధ్యత మీది. రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్న కోర్టుకు వెళ్లేవారు మా నోటికాడి ముద్దను లాక్కోవద్దు. మేము ఎవరిది గుంజుకోవడం లేదు.. సామాజికంగా చట్టపరంగా పక్కన తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్నటువంటి రిజర్వేషన్లు ఇక్కడ కూడా అర్హత ప్రకారం ఇవ్వాలని కోరుతున్నాం. రిజర్వేషన్లు కాపాడుకునే బాధ్యత మనందరిది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం పరిధిలో జరిగే ఎన్నికల్లో ఎవరు జోక్యం చేసుకోకూడదు. ఎవరైనా అడ్డం వస్తె సామ దాన భేద రెండు చేతులు జోడిస్తున్న..లేదంటే తెలంగాణ ఉద్యమ సమయంలో యూనివర్సిటీకి వ్యతిరేకంగా వెళితే వీపు చింతపండు అయింది. మిమ్మల్ని కోరుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చారిత్రాత్మక పునాది. రిజర్వేషన్లు అమలు అయితే మన సమస్యలన్నీ నెరవేరుతాయి. విగ్రహం వస్తుంది, నిధులు వస్తాయి, ఉపాధి కల్పన జరుగుతుంది. రాజకీయం ఎవరి బిక్ష కాదు... గ్రామాల్లో మన పరపతి పెంచుకొని విజయం సాధించాలి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సభలో చర్చించి 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ..అని పొన్నం మాట్లాడారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది" అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆకాశంలో ముగిసిన మిగ్-21 శకం.. 62 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు

మొదటి పేజి తరువాయి

భారత వాయుసేన చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ముగిసింది. సుమారు 62 ఏళ్ల పాటు దేశ రక్షణలో కీలక పాత్ర పోషించిన చారిత్రాత్మక మిగ్-21 యుద్ధ విమానాలు సేవల నుంచి శాశ్వతంగా వైదొలిగాయి. ఈ సందర్భంగా చండీగఢ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఈ రోజు అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్వయంగా మిగ్-21 విమానంలో చివరిసారిగా ప్రయాణించి ఈ శకానికి ముగింపు పలికారు.

### వాటర్ క్యానన్ సెల్యూట్‌తో గౌరవ వందనం

ఈ వీడ్కోలు కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి తదితర త్రివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'పాంథర్స్' అనే ముద్దుపేరున్న 23వ స్క్వాడ్రన్‌కు చెందిన చివరి మిగ్-21 విమానాలకు సైనిక లాంఛనాలతో వీడ్కోలు పలికారు. విమానాలు ల్యాండ్ అయిన తర్వాత వాటర్ క్యానన్ సెల్యూట్‌తో గౌరవ వందనం సమర్పించారు.

### భారత వాయుసేన సత్తాను ప్రపంచానికి చాటిన మిగ్-21

1965, 1971 యుద్ధాల్లో పాకిస్థాన్ విమానాలను కూల్చివేసి భారత వాయుసేన సత్తాను ప్రపంచానికి చాటిన మిగ్-21, 1999 కార్గిల్ యుద్ధంలోనూ తనదైన ముద్ర వేసింది. ముఖ్యంగా, 2019 బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్‌కు చెందిన అత్యాధునిక ఎఫ్-16 విమానాన్ని అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ మిగ్-21తోనే కూల్చివేసి చరిత్ర సృష్టించారు. ఈ ఘటనతో మిగ్-21 సామర్థ్యం మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### భారత వైమానిక దళం మిగ్-21కు ఘన నివాళి

ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న స్క్వాడ్రన్ లీడర్ ప్రియా శర్మ, మిగ్-21 నడిపిన చివరి మహిళా ఫైటర్ పైలట్‌గా నిలిచారు. పాత తరం పైలట్లు సైతం ఈ కార్యక్రమానికి హాజరై, మిగ్-21తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఇకపై మిగ్-21 స్థానంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సేవలు అందించనుంది. "ఆరు దశాబ్దాల సేవ, లెక్కలేనన్ని ధైర్యసాహసాల గాథలు, దేశ గర్వాన్ని ఆకాశానికి మోసుకెళ్లిన యుద్ధ అశ్వం" అంటూ భారత

## లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం.. వ్యయం తగ్గించడమే లక్ష్యం!

మొదటి పేజి తరువాయి

పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే.. ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లు అని, జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందన్నారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే.. ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై సీఎం అసెంబ్లీలో మాట్లాడారు. 'వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉంది. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉంది. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుంది. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతం.



లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్ లైన్ మార్గం కూడా కీలకంగా మారింది. పైప్ లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుక ఆస్కారం ఉంది. మల్టీమోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుంది. ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు. 'మలేషియాలో ఈస్ట్, వెస్ట్ కారిడార్‌లో 8 వరుసల రోడ్లు వేశారు. అప్పట్లో వాజ్‌పేయితో మాట్లాడి నెల్లూరు-చెన్నై హైవేను తెచ్చాం. దేశానికి మణిహారంగా గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్టు మారింది. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తాం. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశం ఉంది. రైల్వేలో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయి. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు కాబోతున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమా? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిభ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిభ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిభ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిభ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిభ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఝుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

# ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పద్ద అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఏం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు. అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాలల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పతితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి విన్నొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట.

# మళ్లీ చేయి చాపుడేనా?

ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసిండ్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు.



అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు

భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత




సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారి పూజ

మన సంస్కృతి సాంప్రదాయాలను పిల్లల కు తెలియజేయాల్సిన బాధ్యత అందరిదీ

మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ వాసంతి





అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేశాల్సిన బాధ్యత అందరికీ ముఖ్యంగా మన పండుగలు విశిష్టత దానిలో దాగివున్న పరమార్థం సైంటిఫిక్ ముఖ్యంగా ప్రతి పండుగలను ఆ కాలానుగున పరిస్థితులు బట్టి సైన్సును జోడించి మన పూర్వీకులు మనకు అందించిన సనాతన ధర్మాన్ని పాటిస్తూ భావితరాలకు తెలియజేయాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు నాయకురాలు మాజీ మేయర్ మధమంచి స్వరూప అన్నారు. ఈ దినం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివశక్తి సాయి దేవాలయంలో నిర్వహించిన కుమారి పూజలో మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పాల్గొన్నారు. మొదట దేవాలయంలోని విజయదుర్గం అమ్మవారికి ఎల్లమ్మ దేవతలకు పూజలు నిర్వహించి అనంతరం ఒక సంవత్సరం నుండి పది సంవత్సరాల లోపల పిల్లలకు కాళ్లకు పసుపు రాసి పారాణి పెట్టి సాంప్రదాయ పద్ధతిలో తాంబూలం అందించి వారిని అమ్మవారిగా భావించి పూజలు చేసి అష్టోత్తర నామాలతో పూజలు చేసి హారతులు ఇచ్చారు దాదాపు 50 మంది కుమారి చిన్నారులు ఈ కుమారి పూజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వాసంతి మాట్లాడుతూ సృష్టికి మూలం శ్రీ అని ఆ స్త్రీని దేవతగా భావించి పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని చెడు మీద మంచి గెలవడమే దసరా పండుగ ఉద్దేశమని ఈ పది రోజులు అమ్మవారిని పూజించడం దానితోపాటు మహిళలను చిన్నారులను (పూజించడం అభినందనీయమని) సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంతమంది చిన్నారులకు పూజ చేయడం ఈ పూజలు పాల్గొనడం తన అదృష్టమని ఆమె అన్నారు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాట్లాడుతూ దసరా నవరాత్రులను పురస్కరించుకొని పంచమి రోజు చిన్నారులకు కుమారి పూజ నిర్వహిస్తున్నామని ఇది ఆనవాయితీగా ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని స్త్రీ లేకపోతే సృష్టి లేదని ఎక్కడైతే శ్రీ పూజించబడుతుందో అక్కడ దేవత నిర్వహిస్తూ స్తారని నివసిస్తారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు దేవాలయ ధర్మకర్త శ్రీరాములు దేవేంద్ర బ్రహ్మానందంరెడ్డి నాగరాజు ధనుంజయ శ్వేత రాఘవేంద్ర ,డాక్టర్ జ్యోతి సాయి మాతృమండలి సభ్యులు మీనా లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాతృమూర్తి శ్రీమతి వై రుక్మిణి ఆర్థిక సాయం అందించారు

# పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఘనంగా ఫ్రెషర్స్ డే

- విద్యార్థులకు ప్రేరణ కలిగించిన కలెక్టర్ ప్రసంగం






అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఫ్రెషర్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %-% "విద్యార్థి జీవితం అనేది కేవలం చదువు, పరీక్షలు మాత్రమే కాకుండా మిత్రులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి వాటిలో కూడా పాల్గొనాలి అని, మనం ఏ కోర్సు చదివినా, ఏ సబ్జెక్ట్ ఎంచుకున్నా అన్నదాని కన్నా, మనం ఎంత కష్టపడ్డాం, ఎలాంటి లక్ష్యాలను చేరుకున్నాం, సమాజానికి ఎలాంటి సేవ చేశాం అనేదే విలువ. ఇంజినీరింగ్ తో పాటు సివిల్ సర్వీసెస్, యూపీఎస్సీ వంటి అత్యున్నత లక్ష్యాలను కూడా సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ %-% "ఇంజినీరింగ్ అంటే పుస్తకాలలోని ఫార్ములాలు మాత్రమే కాదు %-% ఆలోచన, సృజనాత్మకత, క్రమశిక్షణ, కృషి కలిసిన ప్రయాణం. మీరు కొత్త ఆలోచనలు తెచ్చినప్పుడు, సమస్యలను పరిష్కరించినప్పుడు, మీరు కేవలం మీ కెరీర్‌ను కాకుండా, ఈ సమాజాన్ని కూడా మార్చే శక్తిగా మారతారు" అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బాల మాట్లాడుతూ %-% "విద్య అనేది కేవలం ఉద్యోగానికి దారి చూపించేది మాత్రమే కాదు, మనిషిని మలిచే శక్తి. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి జోర్డాన్, ఏవో మనోహర్ రెడ్డి, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డా. వైభవ్, శ్రీ బాలాజీ ఎం.బి.ఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావ్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్ డే ఉత్సవాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వేదికను సందడిగా మార్చారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్






పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ మరియు ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో ఉన్న పెద్దపెద్దగా ఇతర కార్యక్రమాలు తొలగించే కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు నివారణకు తమ ఫౌండేషన్ నిధులు ఖర్చు చేసి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గతంలో కూడా ఎన్నోసార్లు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. పరిసరాలు పరి శుభ్రత పట్ల తమ ఫౌండేషన్ తరఫున పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ,గడ్డి మొక్కలు వీటిని తొలగించేందుకు తాను తయారు చేసిన సూర్య మిత్ర సేంద్రియ మందును పిచికారి చేయించడం జరిగిందన్నారు .

**.రైతులకు సూర్యమిత్ర మందులు పంపిణీ.**

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చిన్న రంగాపురం రైతులు పలువురికి తాను తయారుచేసిన గోమూత్ర ఆధారిత సూర్యమిత్ర మందును రైతులకు ఉచితంగా డాక్టర్ రామిశెట్టి శివశంకర్ అందజేశారు .ఈ మందు వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా మొక్కలు ఎదుగుదలకు అలాగే చీడపీడల నివారణకు ఇది ఎంతగానో పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆలయ ఈవో కెవి రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆఫీస్ ఇంచార్జ్ ఫణీత్ సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, అలమూరు రమేష్, విజయ్ పాల్గొన్నారు.

# తొండూరు లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము.

సిజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు




తొండూర్ **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము ను తొండూరు వైద్యాధికారి డాక్టర్: ఆరిపుల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు ఆకస్మాతుగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము తనిఖీ చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖజా మొద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించి,దోమకాటు వల్ల మలేరియా,



డెంగ్యూ, చికెన్ గునియా, బొదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అలాగే ఈ కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు,,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు అని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్: నాగరాజు అన్నారు ఈ కార్యక్రమములో ఎపిడెమియాలజిస్ట్ ఖజా మొద్దీన్. డాక్టర్:రెస్మా,డాక్టర్: సౌజన్య చర్మ వ్యాది నిపుణులు, డాక్టర్:అనన్య గైనకాలజిస్ట్,డాక్టర్:జాసిత జనరల్ మెడిసిన్, సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ రాఘవ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి



సింహాద్రిపురం **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : సింహాద్రిపురం మండల సచివాలయంలో కడప జిల్లా ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి , ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సమక్షంలో మొక్కల నాటకం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా



**మారెడ్డి జోగి రెడ్డి మాట్లాడుతూ**

'ప్రతి ఇల్లు ఒక మొక్క నాటితే ఆ గ్రామం పచ్చదనంతో నిండిపోతుంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. పచ్చదనం పెరగడం వలన వాతావరణ మార్పులు తగ్గి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం లభిస్తుంది. ఈ రోజు మనం నాటిన మొక్క రేపటి తరాలకు జీవనాధారం అవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా

**పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూలి**

**'ఇలాంటి పర్యావరణ కార్యక్రమాల్లో**

ప్రజలు చురుకుగా పాల్గొనడం అవసరం. ఒక మొక్క నాటడం అంటే ఒక జీవిని కాపాడినట్లే. ఈ ప్రయత్నం వల్ల గ్రామాలు, మండలాలు పచ్చదనంతో కళకళలాడతాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ రకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం" అని అన్నారు. అనంతరం

**పి డి ఆదిశేషా రెడ్డి (ఉపాధి హామీ పీడీ) మాట్లాడుతూ**

'ఉపాధి హామీ పథకం కేవలం పనికి మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, గ్రామాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతోంది. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి గ్రామస్తుడు ఈ ప్రయత్నంలో భాగస్వామ్యం కావాలి" అని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది,బి గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో భూ కబ్జాలపై ప్రజల్లో ఆందోళన

అధికారులపై చర్యలు




కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : 2019 నుండి 2023 వరకు సికె దిన్నె మండలంలో విలువైన భూములు అక్రమంగా ఆక్రమించబడ్డాయన్న ఆరోపణల నేపథ్యంలో, స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ భూ కబ్జాలకు వై. యస్. ఆర్.కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే కారణమన్న ఆరోపణలూ, విమర్శలూ కొనసాగుతున్నాయి. అయినా ఇప్పటివరకు మండల రెవెన్యూ అధికారులు ఎటువంటి గంభీరమైన చర్యలు తీసుకోలేదని మండలవ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార యంత్రాంగం మౌనం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఈ విషయంపై స్పందించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు మాట్లాడుతూ, ప్రజల ఆస్తులను ఆక్రమించిన వారిపై సమగ్ర విచారణ జరిపి, వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలి. లేకపోతే ప్రభుత్వం జవాబుదారీగా భావించబడుతుంది." అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ భూ కబ్జాలపై ప్రత్యేక దర్యాప్తు కమిటీ ఏర్పాటు చేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆక్రోశం రోజురోజుకూ పెరిగిపోతుండగా, సంబంధిత అధికారులు ఎప్పటికి స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారిందన్నారు.

# వైఎస్ జగన్ కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

వైసీపీ నేత ఏకుల రాజేశ్వరి రెడ్డి



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : గత రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను ప్రస్తావించ కుండా కేవలం తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని దూషించడానికే పనిగా పెట్టుకున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సైకో గాడు అనడం అతని మూర?త్వానికి నిదర్శన మని,అలా అనడం పట్ల తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు.శు క్రవారం కడపలోని తన కార్యాలయంలో ఆమె విలేకరు లతో మాట్లాడుతూ అసెంబ్లీ అనేది పవిత్రమైందని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భగవద్గీత మీద ప్రమాణం చేసి అసెంబ్లీకి వచ్చిన విషయాన్ని గుర్తు పెట్టుకోవా లన్నారు.తమ నాయకునికి ప్రతి పక్ష హెూదా ఇవ్వకుండా సూపర్ సిక్స్ అమలు చేయకుండా అసెంబ్లీలో ఇలా వెకిలిగా మాట్లాడే వారిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ సిఎం వైఎస్ జగన్ కు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మతిలేని బాలకృష్ణ అలా అనగానే వారించాల్సిన స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఇంకా కొంత మంది ఎమ్మెల్యేలు ఎకిలిగా నువ్వు కోవ డం సిగ్గు చేటన్నారు.ఆడది కనబ డితే కన్ను కొట్టాలి లేదా కడుపు చేయాలని చెప్పే బాలకృష్ణ ఎమ్మెల్యే పదవికి అనర్హుడని చెప్పారు. బాలకృష్ణ తప్పతాగి మద్యం మత్తులో బయట వేదిక ల పై మాట్లాడినట్లు అసెంబ్లీలో ప్రవ ర్థిస్తే కుదరదన్నారు ఏం మాట్లా డుతాడో అతనికే తెలీదన్నారు. గతంలో ప్రముఖ సినీ నటుడు చిరంజీవి దంపతులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ఇంటికి పిలిచి ఎంతో గౌరవంగా హుందాతనంగా వ్యవహరించారని ఈ విషయాన్ని చిరంజీవే స్వయం గా చెప్పిన విషయాన్ని రాజేశ్వరి రెడ్డి గుర్తు చేశారు.తన తల్లిని,తన అన్న చిరంజీవిని దూషించిన టిడిపి నేతల పంచన చేరిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విషయం లో ఎవరి పక్షాన నిలుస్తారో తేల్చుకో వాలని హితవు పలికారు

# భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించడమే యు ఎస్ ఓ లక్ష్యం


అతిరధుల ఆధ్వర్యంలో అఖిలభారత పాఠశాలల పండుగ ప్రారంభోత్సవం



**(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 :పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 26: భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శు క్రవారం యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఆధ్వర్యంలో అఖిలభారత పాఠశాలల పండుగను ఘనంగా ప్రారంభించారు. పులివెందులలోని వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ అకాడమీ ఆవరణలో మూడు రోజులు పాటు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ ఎస్ ఎస్ కుమార్ గుప్తా అతిథిగా విచ్చేశారు. ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ భారతదేశంలో యుఎస్ఓ లాంటి ఎన్జీవో సంస్థలు పిల్లల్లో దేశవ్యాప్తంగా ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలు తార్కిక నైపుణ్యాలు విద్యార్థి సమగ్ర సంపూర్ణ వ్యక్తిత్వానికి అవసరమైన అన్ని రకాల అవకాశాలను అందించడంలో సఫలీకృతం అవుతున్నారని ప్రశంసించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార్ గుప్తా మాట్లాడుతూ యుఎస్ఓ జాతీయస్థాయి పోటీలను ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకించి పులివెందులలో నిర్వహించడం ఇక్కడి ప్రాంతా చిన్నారులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఒక గొప్ప వేదిక గాని ప్రశంసించారు. విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఒక విద్యార్థికి కావాల్సిన అన్ని నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా ఈ పోటీ ప్రపంచంలో విజేతగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఓ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అయినటువంటి దాసరి భాను ప్రకాష్ సునీల్ కుమార, వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ విజయ్ కుమార్ మిశ్రా నిఖిల్ , రాజేష్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశక్తి అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేకమైనవి

హెచ్ డి ఎఫ్ సి అమ్మవారి పూజలకు ముఖ్య అతిథులుగా బి విఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి



**(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : శక్తి స్వరూపిణి అమ్మవారికి దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేకమైనవని బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నందు శుక్రవారం మరియు దేవి నవరాత్రులను పురస్కరించుకొని బ్యాంకులో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బ్యాంకు సీనియర్ మేనేజర్ సుదర్శన్, మేనేజర్ భాస్కర్ ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి వారి సిబ్బంది హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది సుబ్బారెడ్డిని దుశ్యాలతో సత్కరించారు. ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డి మాట్లాడుతూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వాణిజ్యపరమైన మరియు వ్యక్తిగత ఖాతాదారులకు సేవలందించడంలో ముందుంటారని, ఆధ్యాత్మిక ఆలోచనలతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అని సేవలందించడంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది బ్యాంకింగ్ సేవలు మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అయ్యప్ప చరణ్ సుదర్శన్, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లలగూడూరులో కోటి కుంకుమార్చన కార్యక్రమం



వేముల మండలం **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 :గొల్లల గూడూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ నల్ల నమ్మ దేవస్థానం నందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోటి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు రాంకుమార్ శర్మ ఆధ్వర్యంలో దేవస్థానము నందు సర్వదేవత కలశస్థాపన, అంకురార్పణ, ద్వారా రోహణ మరియు ప్రతిరోజు అమ్మవారికి విశేష పూజలతో పాటు అభిషేకం, విశేషాలంకరణ, నిత్య దీక్షా హెూమం మరియు సాయంకాల సమయాన మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు లలిత త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమివ్వగా భజన కార్యక్రమాలతో అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి తీర్థ ప్రసాదాలు వినియోగించారు.

# ప్రజాదర్బార్లో ప్రజలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి

వివాహ వేడుకలలో ఎంపీ అవినాష్ రెడ్డి





**(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 :పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 26: జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి శుక్రవారం పులివెందులలోని తన కార్యాలయం నందు నిర్వహించినటువంటి ప్రజా దర్బార్లో భాగంగా ప్రజలతో మమేకమై అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం తన కార్యాలయం నందు వివిధ సమస్యలతో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించగా పలు సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేశారు వాటిలో భాగంగానే తనను కలిసినటువంటి కార్యకర్తలతో కులాసాగా వివిధ అంశాలపై చర్చించారు, అనంతరం మెకానిక్ ఇలాహి కుమారుడు ఫిరోజ్ వివాహ వేడుకలకు ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డుకౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ ఓ రసూల్, మైనారిటీ నాయకులు నూరుల్లా, కొంగనపల్లి మురళి , చంద్రమౌళి, సుబ్బయ్య, రమేష్, రాజు, కోడిగుడ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ ఆలయంలో ధనలక్ష్మి అలంకారం



పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 :పులివెందుల లో వెలసిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయం నందు ఉదయం ప్రధాన అర్చకులు సురేష్ బాబు, చంద్రశేఖర్ స్వామి ల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ,అభిషేకాలు అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా ఉభయ దారులు హాల్ గంగాధర్ రెడ్డి దంపతులు, టైలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్, ఈవో కెవి రమణ, ఆధ్వర్యంలో కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది

సైకో లక్షణాలతో సన్నిహితుడుపై కాల్పుల ఘటన

రాజశేఖర్ రెడ్డి దయతో మెంటల్ సర్టిఫికెట్ తో కాల్పుల కేసు నుంచి బయటపడ్డావు

బాలకృష్ణ వ్యాఖ్యలపై వైసిపి నాయకులు మండిపాటు




**(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 :పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 26: ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు చర్చించే అసెంబ్లీలో బాలకృష్ణ మతిభ్రమించిన మాటలు సరికాదని, సైకో లక్షణాలతోనే సన్నిహితునిపై కాల్పులు జరిపి కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డి దయతో మెంటల్ సర్టిఫికెట్ను చూపించి కాల్పుల కేసు నుంచి బయటపడ్డ బాలకృష్ణ గతాన్ని విస్మరించి అధికార మదంతో మాట్లాడుతున్నారని బాలకృష్ణ వ్యాఖ్యలపై పులివెందుల వైకాపా నాయకులు మండిపడ్డారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానవత్వం తో ఆలోచించే నువ్వు అఖండ సినిమా టికెట్ ధరల కోసం మీరు ప్రత్యేకంగా జగన్ ని కలుస్తా అని వర్తమానం పంపించిన కూడా చంద్రబాబు సొంత ఇంటి మనిషి ఆయన నాతో కలిస్తే మీ కుటుంబాల మధ్య మనస్పర్ధలు వస్తాయి అని మీకు కావాల్సిన పని చేసిన ఘనత జగన్ రెడ్డి అని, మీ నాన్నగారు ఎన్టీఆర్ గురించి ఆలోచించి ఆయన పేరు చిరస్థాయిగా ఉండాలనే ఒక జిల్లా కు ఎన్టీఆర్ పేరు పెట్టారని, చేసిన మంచిని మరిచి ఇష్టమొచ్చినట్లు మాట్లాడే నువ్వు నిజమైన సైకో అని పులివెందుల వైసీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు బాలకృష్ణ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వు ఛైర్మెన్ గా ఉన్న బసవతారకం ఆసుపత్రి కి కూడా రాజకీయాలు పక్కనపెట్టి మరీ సీఎంఆర్ ఎఫ్ నిధులు బకాయిలు లేకుండా చేసిన ఘనత జగన్ జగన్మోహన్ రెడ్డి అని, అలాంటి మంచి మనిషి ని తూలనాడటానికి నీకు నోరు ఎలా వచ్చింది జగన్ అసెంబ్లీ కి వస్తే ఎక్కడ మీ ఆగడాలు , మోసాలు ప్రజలకు తెలుస్తాయో అని ఆయన ను అసెంబ్లీ కి రానివ్వకుండా నాటకాలు ఆడుతూ అసెంబ్లీ లో డ్రామాలు చేస్తున్నారని, చిరంజీవిని బాలకృష్ణ అవమానించిన కూడా నోరు ఎత్తి ఖండించలేని దయనీయ స్థితి తో పవన్ కళ్యాణ్ పార్టీ కేడర్ ఉన్నదని, ఈ కూమి ప్రభుత్వం లో మిత్ర పక్షాలకు కూడా మాట్లాడే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేకుండా పోయాయని, అప్పట్లో మహిళలను కించపరిచేలా అవమానకరంగా మాట్లాడి, ఇప్పుడు అసెంబ్లీ లో కూడా చెత్తవాగుడు వాగుతూ అన్నింటికీ మెంటల్ సర్టిఫికెట్ సాకు గా చూపే నువ్వు ఇకనైనా బుద్ధి గా మాట్లాడితే బాగుంటుంది ఇంకోసారి పునరావృతం కాకుండా ఉంటే మంచిది అని వైసీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ , కోఆప్షన్ చంద్రమౌళి, బలిజ సంఘం నేత హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో లక్ష్మీదేవిగా అమ్మవా రు గ భక్తులకుదర్శనం



పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : దెందులూరు దసరా మహోత్సవాలు గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శుక్రవారం గోపన్న పాలెం శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. గోపన్నపాలెంతోపాటు వీధి గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. పోతునూరు జోగన్నపాలెం సీతంపేట కొవ్వలి శ్రీరామవరం గంగన్నగూడెం గాలైగుడు గ్రామాల్లో అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

## పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా సంబంధిత శాఖల అధికారులు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ఆదేశించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్,లో 62వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోపారిశ్రామిక రంగాన్ని పరిచే విధంగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయుచున్న తిమ్మసముద్రం, ఉరిచింతాల, కుదేరుప్రాంతాలలోఎంఎస్ఎంఈ పారిశ్రామికవాడాలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఏ పిఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో 2015- 2020-23,2023 -27 పాలసీలో 17 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ, విద్యుత్ రాయితీ, వడ్డీ రాయితీ, స్టాంప్ డ్యూటి రాయితీ లకు 93 లక్షల %దీ%3 వేల 782 రూపాయల సబ్సిడి మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తుచేసుకున్నఅనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలనిఅధికారులను ఆదేశించారు. గత నెల ఆగష్టు నుండి ఇప్పటి వరకు 1586 దరఖాస్తులు రాగా వాటిలో 1547 కు ఆమోదం తెలిపారు. మిగిలిన 39 కి వెంటనే ఆమోదించాలనిఅధికారులను ఆదేశించారు. సాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ వర్గల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్ డి ఎం ను ఆదేశించారు. ఇటీవల ప్రారంభమైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నందు స్టార్టప్ లకు కావలసిన మౌలికవసతులు కల్పించాలని ఆదేశించారు. రాయదుర్గం కి చెందిన పారిశ్రామికవేత్త కు స్థల సేకరణ చేయవలసినదిగా పరిశ్రమల అధికారి ని ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి వీర్రాజు, డి జడ్ ఎం దేవ కాంతమ్మ, ఎల్డీఎం నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి

దీనిపై ఎన్నికల ముందు హామీ కూడా ఇచ్చామన్న ఎమ్మెల్యే

పెరుగుతున్న జనాభాకనుగుణంగా డ్రైనేజీ సమస్య వస్తోంది

డీపీఆర్ కూడా ఇచ్చాం.. వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అనంతపురం నగరంలోని దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి అసెంబ్లీ వేదికగా ప్రజా వాణిని వినిపించారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో 50 డి విజన్లు, 4 పంచాయతీలు ఉన్నాయన్నారు. ఇప్పటికే నగరంలో జనాభా 5లక్షలు దాటిందని.. డ్రైనేజీ సమస్య కూడా పెరుగుతోందన్నారు.



అందుకే దీనికి శాశ్వత పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా అవసరం అన్నారు. 2024ఎన్నికల ముందుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ 17న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు, డిసెంబర్ 30న ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా ఇచ్చినట్టు వివరించారు. కావున వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఆమోదం తెలిపి.. పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ లను విజ్ఞప్తి చేశారు.

## అప్పుడే పుట్టిన నవజాత శిశువును కవర్ లో చుట్టి రోడ్డు పక్కన వదిలేసిన ఘటన

తక్షణం రంగంలోకి దిగిన ఐసీడీఎస్ పీడీ నాగమణి, మహిళా పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు

అక్కున చేర్చుకున్న అధికారుల బృందం

ప్రభుత్వాస్పత్రికి తరలింపు

జీజీహెచ్ డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆధ్వర్యంలో ప్రత్యేక చికిత్స



తెలతెల వారుతుండగా అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఎవరో ఓ కవర్ లో చుట్టి రోడ్డు పక్కన వదిలివెళ్లారు. అంతలోనే శిశువు ఏడుపు విని చుట్టుపక్కల ఇళ్ల వారు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు క్షణాల్లో అక్కడికి చేరుకొని శిశువును అక్కున చేర్చుకున్నారు.

అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అనంతపురం సాయినగర్ 7వ క్రాస్ లో గురువారం తెల్లవారుజామున నవజాత శిశువు(ఆడబిడ్డ)ను పాలిథిన్ కవర్ లో చుట్టి రోడ్డు పక్కగా వదిలి వెళ్ళడం అందరినీ ఆందోళనకు గురి చేసింది. శిశువు ఏడుపులు విని చుట్టు పక్కల ఇళ్ల వారు నిద్రలేచి అందరికీ సమాచారం ఇచ్చారు.

### తక్షణం రంగంలోకి అధికారులు

ఈ విషయం తెలుసుకున్న వెంటనే 3వ సచివాలయం మహిళా పోలీస్ టీఎం సుస్మిత, అంగన్వాడీ కార్యకర్త అరుణ, ఏ.ఎన్.ఎం లక్ష్మీ ఎక్కడికి చేరుకున్నారు. ఐసీడీఎస్ పీడీ మల్లెపోగు నాగమణి, డీసీపీఓ మంజునాథ్, టూ టౌన్ ఎస్.ఐ రుష్యేంద్ర, ఎస్.ఐ చైల్డ్ లైన్ సురేష్ తదితరులు రంగంలోకి దిగారు. శిశువును పరిశీలించారు.

### పెద్దాసుపత్రి తరలింపు

బొడ్డూడని.. కళ్లు కూడా తెరవని నవజాత శిశువును అధికారుల బృందం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు.

డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత చొరవతో మెరుగైన వైద్యం

అదే రోజు ఉదయం ఎనిమిది గంటలకల్లా సమాచారం తెలిసిన వెంటనే డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆస్పత్రికి చేరుకున్నారు. తనే స్వయంగా శిశువును పరీక్షించారు.వైద్యులతోనూ మరోసారి అన్ని రకాలుగా పరీక్షించారు. శిశువుకు అంటిన రక్తపు మరకలను శుభ్రం చేయించారు. నవజాత శిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతానికి శిశువు ఆరోగ్యంగానే ఉందని, అయినా 72 గంటలు తమ పరిశీలనలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఆ తరువాత ఆస్పత్రిలోని అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ న్యూట్రిషన్ బోయ సాయిపల్లవి, కౌన్సిలర్ డా.రాధ, స్టాఫ్ నర్స్ బళ్లారి సుకన్య, ఇతర సిబ్బందితో మాట్లాడి..శిశువుకు కావలసిన పాలను అందించాలని సూచించారు. 72 గంటల తరువాత శిశువును ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని శిశు గృహకు తరలించినా అవసరమైన పాలు ఇక్కడి నుంచే అందిస్తామని డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ఐసీడీఎస్ పీడీ నాగమణికి సూచించారు. సకాలంలో స్పందించిన మహిళా పోలీస్ సుస్మిత, అంగన్వాడీ వర్కర్ అరుణ, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీ సహా అధికారులందరికీ స్థానికులు అభినందించారు.

## కలెక్టర్లతో సి.ఎస్. కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ.

అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : సూపర్ జి .ఎస్. టి. మరియు సూపర్ సేవింగ్స్, సీజనల్





కండిషన్స్, పిఎం కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్,విండ్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సంబంధిత అంశాలపైశుక్రవారంరాష్ట్రసచివాలయం నుండిప్రభుత్వ ప్రధానకార్యదర్శికె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్, కమర్షియల్ టాక్స్ జిఎస్టి, ఏపీ ఎస్పీడీసీ నెడ్ క్యాప్, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు జిఎస్టిరేట్లతగ్గింపుప్రయోజనాల గురించి సామాన్య ప్రజలకు సైతం అవగాహన కల్పించే విధంగాచర్యలుతీసుకున్నామని తెలిపారు. . అలాగే జిల్లాలో పీ.ఎం.కుసు%శీ% సంబంధించి జిల్లాలోని 20 విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో 111 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల పనులను పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ శేషాద్రి, నెడ్ క్యాప్ అశోక్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ సురేంద్ర రెడ్డి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ..



అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో శుక్రవారం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి జిల్లా విషయాల గురించి ఎంపితో అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిపి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర మరియు జిల్లాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ, నూతన టెక్నాలజీ మరియు సాఫ్ట్వేర్ ని ఉపయోగించి సత్వరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని డిజిపికి ఈ సందర్భంగా అభినందలు తెలియజేశారు. మన రాష్ట్రంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హెూం మంత్రి ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని ఎంపి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఉన్న అన్ని అంశాల పురోగతిలో ముందుండాలి.

ప్రతినెల కరెక్ట్ సమయానికి అంగన్వాడి సెంటర్లో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ జరగాలి.

టీనేజ్ ప్రెగ్నెన్సీలో బాగా తగ్గించాలి.

బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

– జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్–



పుట్టపర్తి, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అంగన్వాడి కేంద్రాలలో జరిగే అన్ని పురోగతిని చూపి జిల్లాను ముందంజలో ఉండేలా ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ యొక్క సమీక్ష సమావేశం నిర్వహించడం అయినది. తొలుత కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ యొక్క ప్రగతిని కలెక్టర్ కు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఉన్న అన్ని అంశాల పురోగతిలో ముందుండాలని,ప్రగతిని చూపాలని అన్నారు. బాధ్యతగా పనిచేయాలని కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చు పిల్లలకు చదువు చెప్పి సమయానికి ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని అన్నారు. పౌష్టిక ఆహారం సరఫరాలో ఏవైనా నోట్లు పాట్లు ఉంటే వెంటనే సరి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలపై సిడిపిఓలు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో నీటి వసతిని కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పర్యవేక్షించాలని అన్నారు. అవ్వ అంగన్వాడి కేంద్రాలలో ఉద్యాన మొక్కలను నాటి పెంచాలని పిల్లలకు మంచి కూరగాయల కూరలను పంపిణీ చేయాలని పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. తప్పక హాజరు ను పర్యవేక్షించాలని అన్నారు ఎక్కువ శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో ప్రతినెల కరెక్ట్ సమయానికి అంగన్వాడి సెంటర్లో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ జరగాలని, ప్రతి సెంటర్ నందు ఆకుకూరలను వెజిటబుల్స్ ను పెంచేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు అంతేకాకుండా ప్రతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ తల్లిదండ్రులకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేయాలని, అంతేకాకుండా బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీలో బాగా తగ్గించాలని తెలియజేశారు. ప్రతినెల మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ పైన సమీక్ష సమావేశం జరుగుతుందని, సమీక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రమీల పీడీ ఐసిడిఎస్ సిడిపివోలు శ్రీమతి నాగమల్లేశ్వరి, శ్రీమతి రాధిక, శ్రీమతి జయంతి, శ్రీమతి శాంతా లక్ష్మీ, శ్రీమతి ధనలక్ష్మి, శ్రీమతి శాంతా లక్ష్మి శ్రీమతి ధనలక్ష్మి శ్రీమతి కవిత, శ్రీమతి గాయత్రి మొదలుకు సిడిపివోలు మరియు శ్రీమతి గీతాబాయి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, శ్రీ మహేష్ డిసిపిఓ మరియు డిసిపియు సిబ్బంది ఓఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్

జిఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి

మాసాంతపు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి

జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %–% సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో




ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిఎస్టీ పురోగతి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా జిఎస్టీ ఛాంపియన్గా (నోడల్ అధికారి) జాయింట్ కలెక్టర్, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు, డివిజన్ వారీగా ఆర్డీవోలు, మండల వారీగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వాణిజ్య పన్నుల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వివరించారు. మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్షాప్లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై జిల్లా, మండల స్థాయి అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. వీటితోపాటు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలు, అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డుల ప్రధానం, రీ సర్వే, వ్యవసాయం, మొక్కల పెంపకం, వివిధ అంశాలలో సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు, జిల్లాఅధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణపై 'అనంత' వైసీపీ నేతల ఫైర్





అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిపై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అనంతపురంలో వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసిన నాయకులు బాలకృష్ణకు మంచి బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నాయకులు బాలకృష్ణ చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ తీవ్ర స్థాయిలో హెచ్చరించిన నాయకులు బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి బాలకృష్ణ సైకో కాబట్టే అతడికి మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చారు బాలకృష్ణకు మానసిక స్థితి సరిగా లేదు.. అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు గతంలోనూ ఓ సినిమా ఫంక్షన్ వేదికగా మహిళలపై అసభ్యంగా వ్యాఖ్యలు చేశాడు బాలకృష్ణ వ్యాఖ్యలు అతడి దిగజారుడుతనానికి నిదర్శనం. తక్షణం బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలి. బాలకృష్ణ తన తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.

## ప్రతి సమస్య క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

## పిజిఆర్ఎస్ సమస్యలపై కమిషనర్ సమీక్ష



అనంతపురం, నగర పాలక సంస్థ, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అనంతపురం కార్పొరేషన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించే ప్రతి సమస్యను అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ బాలస్వామి ఉద్యోగులకు సూచించారు, శుక్రవారం స్థానిక కౌన్సిల్ హాల్లో అన్ని విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించే అర్జీలు వచ్చే సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలన్నారు అంతేకానీ హడావిడిగా అర్జీలు పరిష్కరించామంటే పరిష్కరించామన్నట్లుగా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు సంబంధిత సమస్య పరిష్కారంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఇబ్బందులు ఉంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి చర్చించి పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ వేదికకు వచ్చే ప్రతి సమస్య అర్జీ విలువైనదిగా గుర్తించాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఆఖరి నిమిషంలో హడావిడిగా పరిష్కరించినట్లు సందేశాలు పంపటం లాంటి చర్యలు చేపట్టవద్దని సూచించారు ప్రభుత్వం పిజిఆర్ఎస్ పట్ల ప్రత్యేక శ్రద్ధతో సమస్యల పరిష్కారాలకు చర్యలు చేపడుతుందన్నారు కావున ఉద్యోగులు సమస్యల పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.



## ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసిన

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు




అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో అనంతపురం ఉమ్మడి జిల్లాకు సంబంధించి శాసనసభ్యులు ఇద్దరు ముగ్గురు ఆర్ డి టి ఎఫ్ సి ఏ ఆర్ గురించి మాట్లాడడం సిగ్గుచేటని ఆర్డిటి సమస్త చేస్తున్న సేవలు అనంతపురం జిల్లా లో ఉండబడిన ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు చిన్న పెద్ద ముసలి ముతక పిల్ల పిసక ప్రతి ఒక్కరికి ఆర్డిటి సమస్త చేస్తున్న సేవలు చిన్న చిన్న మారుమూల ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు తెలుసు కానీ అనంతపురం జిల్లా నందు 14 ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఒత్తిడి తెచ్చి కేంద్ర ప్రభుత్వంపై మోడీ అంశాలను ఒప్పించే విధంగా త్వరలో చూపాలని ఆర్ డి టి హాస్పిటల్ అనేక నిరుపేదలు ప్రాణాలు కాపాడిన హాస్పిటల్లో మూతపడుతున్న తరుణంలో వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సాకే హరి కేపీ నారాయణస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగన్ సైకో అని రాష్ట్రంలో ఎవ్వరిని అడిగినా చెప్తారు

జగన్ ను సొంత చెల్లెలే సైకో అన్న విషయం మరిచారా

జగన్ సైకో కాబట్టే రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారు

వైసీపీ నాయకుల మాటలు హాస్యాస్పదం

వైసీపీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన గౌస్ మోద్దిన్



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో అని ఎవరని అడిగినా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పేరే చెప్తారని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాల చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ పై వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైచీపి నాయకుల మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు. జగన్ సైకో కాబట్టి తన సొంత తల్లిని, చెల్లిని గెంటేసారన్నారు. ఆ విషయం స్వయాన తన చెల్లెలు షర్మిల చెప్పిన విషయాన్ని వైసిపి నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. సొంత తల్లిపై ఆస్తి కోసం కేసు వేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి పరిపాలించాలనుకున్న సైకో జగన్మోహన్ రెడ్డి అని గౌస్ తెలిపారు. ఇదే అసెంబ్లీ సాక్షిగా నందమూరి తారక రామారావు గారి కుమార్తె నారా భువనేశ్వరిని వైసిపి నాయకులు జుగుప్సాకరంగా మాట్లాడినప్పుడు మీ నోరులు ఏమయ్యాయి అని వైసిపి నాయకులపై మండిపడ్డారు. మీలా లోపల ఒకటి బయట ఒకటి మాట్లాడే మనస్తత్వం నందమూరి బాలకృష్ణకు లేదన్నారు. జగన్, ఆ పార్టీ నాయకులు సైకోలు కాబట్టే రాష్ట్ర ప్రజలు వారిని 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. నందమూరి బాలకృష్ణ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని, నందమూరి బాలకృష్ణ అభిమానుల ఓర్పును పరీక్షించవద్దని గౌస్ మోద్దిన్ వైసిపి నాయకులకు హితవు పలికారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలి

పాఠశాలల్లో ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

గతంలో నాడు-నేడు పనులు అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారన్న సునీత

పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని కోరిన సునీత



రాప్తాడు నియోజకవర్గం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల్ని పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పారన్నారు. చెప్పిన ప్రకారం ఇది అమలు చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో బియ్యం సరిగా లేక పిల్లలు మధ్యాహ్న భోజనం తినేందుకు ఇష్టపడే వారు కాదని.. చాలా మంది ఇళ్ల వద్ద నుంచే తెచ్చుకునే వారన్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేయడం వలన భోజనం చాలా రుచిగా ఉంటోందని.. అందుకే పిల్లలు కూడా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. పిల్లలు గతం కంటే ఎక్కువ మంది భోజనం చేస్తున్నందున పాఠశాలలకు అందించే బియ్యం సరిపోవడం లేదన్నారు. ఇటీవల పాఠశాలల్ని సందర్శించినప్పుడు ఉపాధ్యాయులు తమ దృష్టికి ఈ సమస్య తీసుకొచ్చారన్నారు. కావున పాఠశాలల్లో అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో పాఠశాలల్లో నాడు - నేడు పేరుతో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలించి వెళ్లిపోయారన్నారు. అందుకే ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. మొండిగోడలు, తలుపులు లేని పాఠశాలలు, పిల్లలకు అసౌకర్యంగా ఉన్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కొన్ని వసతి గృహాలు, కస్తూరిబా, ఎంజేపీ పాఠశాలల్లో అదనంగా నిర్మాణాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్ లో పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

# తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో ముందస్తుగా దసరా వేడుకలు

కార్యాలయమే దేవాలయంగా భావించి ప్రత్యేక పూజలు

రాష్ట్రంలోని తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానం రావడం ఎంతో సంతోషం

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి భారీకే కట్ చేసిన జెసి ప్రభాకర్ రెడ్డి









తాడిపత్రి, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దసరా నవరాత్రుల్లో భాగంగా దసరా వేడుకలను ముందుగానే కార్యాలయంలో అమ్మవారి చిత్ర పటాలను ఉంచి ప్రత్యేక పూజలు చేసి వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో తాడిపత్రి మొదటి స్థానం ర్యాంకింగ్ దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తో కలిసిభారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# ఫార్మా సుంకాల షాక్

సెన్సెక్స్ 733 పాయింట్లు పతనం

81,000 దిగువ స్థాయికి సూచీ



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ వరుసగా ఆరో రోజూ నష్టపోయింది. తమ దేశంలోకి దిగుమతయ్యే బ్రాండెడ్ ఔషధాలపై వచ్చే నెల 1 నుంచి 100% సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తాయి. ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజును కూడా భారీగా పెంచిన నేపథ్యంలో ఐటీ రంగ షేర్లలో వరుసగా ఐదో రోజూ అమ్మకాలు కొనసాగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిరవధిక అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచాయి. దాంతో ప్రామాణిక సూచీలు శుక్రవారం భారీ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద ముగిసింది. ఒక దశలో సూచీ 827.27 పాయింట్లు క్షీణించి 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 236.15 పాయింట్లు కోల్పోయి 24,654.70 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీకి మూడు వారాల కనిష్ఠ ముగింపు స్థాయిలివి. ఈ వారంలో గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,587.50 పాయింట్లు (3.16 శాతం) క్షీణించింది. నిఫ్టీ సైతం 768.9 పాయింట్లు (3%) పతనమైంది. ఈ ఆరు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.16.34 లక్షల కోట్లు తగ్గి రూ.450.55 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఐపీఓకు ఆర్వీ ఇంజనీరింగ్ హైదరాబాద్‌కు చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెన్సీ సంస్థ ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.202.5 కోట్ల తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్‌కు చెందిన 67.5 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనుంది.

# పామిడి మండలం .కొట్టాల గ్రామానికి చెందిన దేవన సతీష్ రెడ్డి మృతి

# ఘటనపై పోలీసు విచారణలో తేలిన విషయాలు ఇవి...



అనంతపురం,క్రైమ్, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : సంఘటనా స్థలంలోని సాక్ష్యాధారాల సేకరణ, డాగ్ స్క్వాడ్ పరిశీలన, పోస్టుమార్టం నివేదిక, సిసిటీవి ఫుటేజీ పరిశీలన, ట్రాక్టర్ డ్రైవర్ నేర ఒప్పుదల స్టేట్మెంట్ ఆధారముగా ఇప్పటి వరకు పోలీసుల విచారణలో తెలియ వచ్చినది ఏమనగా... 24-09-25 వ తేదీ రాత్రి సుమారు 8:40 గంటల ప్రాంతంలో పామిడి -నాగసముద్రం రోడ్డులోని సిమెంటు పెళ్లల ఫ్యాక్టరీ దగ్గర సతీష్ రెడ్డి రక్తగాయాలతో చనిపోయి పడి ఉన్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పామిడి ఇన్చార్జి సి.ఐ రాజు, వారి సిబ్బంది నేర స్థలమునకు చేరుకున్నారు. అక్కడ నేరస్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ల ద్వారా ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టడం జరిగినది. దర్యాప్తులో మొదటగా మృతుడు సతీష్ రెడ్డికి ఎవరితోనైనా విభేధాలు గానీ, ఆస్తి తగాదాలు గానీ మరియు ఏ విధమైన కక్షలు కార్పణ్యాలు ఉన్నాయోమోనని అన్ని కోణాలలో విచారణ ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సుమారు మూడు బృందాలు రంగంలోకి దింపి అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేపట్టడం జరిగినది. నేర స్థలమునకు దగ్గర్లో ఉన్న సిసిటీవి పరిశీలంచగా... నేరము జరిగిన సమయంలో ఒక మూడు వాహనాలు ఆ రోడ్డు గుండా వెళ్లినట్లుగా గుర్తించి ఆ వెళ్లిన వాహనాలను గుర్తించి విచారించడం జరిగినది. ఇలా విచారించేటప్పుడు ఒక ట్రాక్టర్ వెనుక వైపున రక్తపు మరకలు అంటుకుని ఉండటాన్ని గుర్తించి సదరు ట్రాక్టర్ డ్రైవర్ దేవరపల్లి సాయికుమార్ ను విచారించగా అతను 24-09-25 వ తేదీ రాత్రి సుమారు 8:20 గంటల సమయంలో ట్రాక్టర్ లో ఇంటి సామానులు లోడ్ చేసుకుని పామిడి నుండీ గుత్తి మండలం బ్రాహ్మణపల్లిలో దించడం కోసం వెళ్తుండగా మార్గమధ్యంలో అనగా నేరస్థలం దగ్గర రోడ్డు మధ్యలో ట్రాక్టర్ లోని కొన్ని సామానులు కిందకు పడిపోగా వాటిని తిరిగి పెట్టుకోవడానికి ఆపిన సమయంలో ఒక వ్యక్తి మోటారు సైకిల్ పై వెనుక వైపు నుండీ వచ్చి ట్రాక్టర్ కు గుద్దుకుని పడిపోయాడు. ఆ వ్యక్తిని పరిశీలించగా రక్త గాయాలై బాధతో అరుస్తూ ఉండినాడు. నేను అది గమనించి నా పైన ఏమైనా కేసు అవుతుందేమోనని ముందుకు వెళ్లిపోయి సామాన్లు అన్లోడ్ చేసి తిరిగి అదేరోజు రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో అదే దారి గుండా పోతూ తన ట్రాక్టర్ కు గుద్దుకున్న వ్యక్తి చనిపోయి ఉండటాన్ని గమనించి ట్రాక్టర్ ను తీసుకుని పామిడిలోని ట్రాక్టర్ ఓనర్ రాజకుళ్లాయప్ప ఇంటి వద్ద వదిలి వెళ్లిపోనట్లు వెల్లడించాడు. అంతేకాకుండా... నేరస్థల పరిశీలనలో మోటారు సైకిల్ ముందు భాగం బాగా డ్యామేజ్ అయ్యి ఆ విడి భాగాలకు ట్రాక్టర్ కు సంబంధించిన పింక్ కలర్ పెయింట్ అంటుకున్నట్లు గమనించడం జరిగింది. పోస్టుమార్టం నివేదికలో మృతుడిపై ఉన్న గాయాలు యాక్సిడెంట్ లో కలిగిన గాయాలుగా ప్రాథమిక నివేదికలో వచ్చింది ఈ కేసులో లీగల్ ఒపీనియన్ తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంతకల్లు ఇన్చార్జి డీఎస్పీ రవిబాబు తెలిపారు.

# హిందీ భాషాభివృద్దినకు సహకరించండి మంత్రి కె. అచ్చెన్నాయుడునకు విన్నవించిన హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ప్రతినిధుల బృందం

## నిర్మాత వీరశంకర్ను సత్కరించిన హిందీ ప్రచారసభ బృందం




అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్** 26 : ప్రముఖ సినిమా డైరక్టర్, శు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధినకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక మరియు మత్స్య శాఖమంత్రి కె. అచ్చెన్నాయుడు కి విన్నవించిన హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ప్రతినిధుల బృందం. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మంత్రి అచ్చెన్నాయుడు తో మాట్లాడుచూ హిందీ భాష నేర్చుకోవడం వలన భారతదేశంలో ఎక్కడైనా భాషా సమస్య లేకుండా జీవనం సాగించవచ్చునని, ప్రస్తుతం విదేశాలలో కూడ హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చదివే విధంగా అక్కడి ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయని, హిందీ భాష వలన దేశ, విదేశాలలో కూడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని, భారతదేశ పౌరులు దేశ అధికార భాష హిందీని విధిగా నేర్చుకోవాలని కావున మన రాష్ట్రంలో హిందీ భాష అందరూ మాట్లాడే విధంగా చర్యలు తీసుకోవాలని




తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుచూ హిందీ భాషాభివృద్ధినకు తనవంతు కృషి చేస్తానని హిందీ ప్రచారసభ హైదరాబాద్ స్థాపించి 90 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని హిందీ భాష ప్రచారం చేయడం అభినందనీయమని అదేవిధంగా హిందీ ప్రచారసభ పత్రిక అయిన వివరణ్ పత్రికా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు హిందీ ప్రచారసభ ప్రతినిధులకు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ సినీ రచయిత, డైరక్టర్ నిర్మాత వీరశంకర్ను హిందీ ప్రచారసభ ప్రతినిధులు ఘనంగా సత్కరించడం జరిగినది. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి డైరక్టర్ వీరశంకర్ తో మాట్లాడుచూ దక్షిణాది సినిమాలలో హిందీ ప్రాముఖ్యతను తెలియజేసే సన్నివేశాలు వుండే విధంగా చూడాలని, దక్షిణాదిలో ఇప్పటి వరకు సూపర్హిట్ అయిన సినిమాలన్నింటిని హిందీలో డబ్బింగ్ అయ్యేవిధంగా సినీ ప్రముఖుల దృష్టికి తీసుకెళ్ళాలని దీనివలన దేశవ్యాప్తంగా దక్షిణాది రాష్ట్రాల చిత్రాలకు ఆదరణ పెరగడమే కాకుండా దక్షిణాది చిత్రాలకు డిమాండ్ పెరుగుతుంది. దక్షిణాది ప్రజలకు సినిమా రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడ పెరుగుతాయని, ప్రజలలో ఉత్తర, దక్షిణ భేదభావం లేకుండా జాతీయ సమైఖ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వీరశంకర్ హిందీ ప్రచారసభ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషియల్ ఆడిట్ అకౌంట్ బిలిటి మరియు ట్రాన్స్ పెరెన్సి మేనేజింగ్ డైరక్టర్ జి.శ్రీకాంత్, ఎడుక్లో వ్యవస్థాపక, సి.ఇ.వో శ్రీనివాస ముద్దలాపురం, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ సభ్యులు శివా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ఎలాంటి సంస్కరణ






దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? ఈ విషయాన్ని తెలుసుకునేందుకు నేను నెల నెలా రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ కోసం ఎదురుచూస్తుంటాను. స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం, ఉపాధి, వాణిజ్యం మొదలైన కీలక సూచికల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పనితీరును విశ్లేషించే ‘స్టేట్ ఆఫ్ ది ఎకానమీ’ (దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి) వ్యాసాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతాను. ఆ వ్యాసం ఆరంభంలో ఒక హెచ్చరిక ఉంటుంది. అది నన్ను తప్పక ఉల్లాసపరుస్తుంది. సెప్టెంబర్ బులెటిన్‌లోని ఆ హెచ్చరిక ఇలా ఉన్నది: ‘ఈ వ్యాస రచనలో డాక్టర్ పూనమ్ గుప్తా (డిప్యూటీ గవర్నర్) సమకూర్చిన మార్గదర్శకత్వం, నిశితంగా చదివి మార్పులు, చేర్పులకు చేసిన సూచనలను కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరిస్తున్నాము... ఈ వ్యాసంలో వ్యక్తమైన అభిప్రాయాలు రచయితలవే గానీ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయాలు కావు’. ఈ మాటలు నాకు గొప్ప వినోదం. ఎందుకంటే గవర్నర్ ఆమోదం, అనుమతి లేకుండా ఒక్క మాట కూడా ఆర్బీఐ నుంచి వెల్లడవదు. డిప్యూటీ గవర్నర్ అకడమిక్ పరిశోధనా పత్రం లేదా ప్రసంగం సైతం ముందుగా గవర్నర్ ఆమోదం పొంది తీరుతుంది. ఏవైనా ఆయన అనుమతితో మాత్రమే జరుగుతాయి. ఆ హెచ్చరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ఆ వ్యాసాన్ని దేశంలో చాలా మంది, ముఖ్యంగా అర్థశాస్త్ర బోధన, పరిశోధనలలో ఉన్నవారు చదువుతుంటారు. దాని నుంచి విస్తారంగా ఉటంకింపులు చేస్తారు. ఆ వ్యాసంలో పదే పదే ప్రస్తావితమయ్యే పదం ఒకటి ఉన్నది: ‘అనిశ్చితి’. అవును, అనిశ్చితే, ఒకచోట కాదు, ఎల్లెడలా. ద్రవ్యోల్బణం, ధరలు, ఉద్యోగిత, వేతనభత్యాలు, పెట్టుబడులు, ఆదాయాలు, పన్నులు, విదేశీ వాణిజ్యం మొదలైన విషయాలలో ఎంతో అనిశ్చితి. ప్రభుత్వమూ, రిజర్వ్ బ్యాంక్ కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాయి, మరెన్నో చర్యలు చేపట్టాయి. అయినా అనిశ్చితే! ఈ అనిశ్చితి ఆర్థికేతర రంగాలకూ వ్యాపించింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్, ఓటర్ జాబితాలు, ఎన్నికల, చట్టాలు, వాటిని అమలుపరిచే విధి విధానాలు, విదేశాంగ విధానం, ఇరుగుపొరుగు దేశాల పట్ల అనుసరించాల్సిన విధానం మొదలైన విభిన్న విషయాలలో కూడా అనిశ్చితి ఎక్కువగానే ఉన్నది. వాస్తవంగా అనిశ్చితి అనేది ఆర్థికంగా, ఇతరత్రా దేశ ప్రస్తుత స్థితిగతులను నిర్వచిస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులకు కారణమేమిటి? రిజర్వ్ బ్యాంక్ చెప్పే మాట ఒక్కటే: ‘ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకొంటోంది’. ఇక్కట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం మాదిరిగానే రిజర్వ్ బ్యాంక్ కూడా ఏదో ఒక అంశాన్ని ఆసరాగా తీసుకోవడం పరిపాటి. ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వానికి తట్టిన తరుణోపాయం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు. ఈ రేట్ల తగ్గింపు జీఎస్టీ సంస్కరణల్లో ఒక మైలు రాయి అని రిజర్వ్ బ్యాంక్ అభివర్ణించింది. అవునా? జీఎస్టీని అధిక స్థాయిలో బహు విధంగా నిర్ణయించడమే అసలు పాపం. మరి ఆ అధిక, అనేక రేట్లను తగ్గించడంలో ‘సంస్కరణ’ ఏముంది? అయినా అదెలా సంస్కరణాత్మక చర్య అవుతుంది? జీఎస్టీ చట్టాల రూపకల్పన సక్రమంగా లేదు. జీఎస్టీ వ్యవస్థ నిర్మాణం తప్పుడు రీతుల్లో ఉన్నది. దాని నియమ నిబంధనలు తప్పు. పన్ను రేట్లు శుద్ధ తప్పు. బహు విధంగా, అందునా అత్యధికంగా ఉన్న పన్ను రేట్లను తగ్గించడమనేది పథ నిర్దేశక సంస్కరణ ఎలా అవుతుంది? అయితే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు 2,00,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా వేస్తున్నారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,57,00,000 కోట్లు నామమాత్ర స్థూల దేశీయోత్పత్తికి వ్యతిరేకంగా ‘అదనపు’ డబ్బు 0.56 శాతం (ఇది జాతీయ రుణం%-% జీడీపీ నిష్పత్తిని కచ్చితంగా సూచిస్తుంది. ఈ నిష్పత్తిని దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అప్పులను తిరిగి చెల్లించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. జాతీయ రుణం%-%జీడీపీ నిష్పత్తి అధికంగా ఉంటే ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లవచ్చు) మన దేశంలో కిరాణా విపణి వార్షిక విలువ రూ. 82,00,000 కోట్లు అని అంచనా. దీనికి వ్యతిరేకంగా ‘అదనపు’ డబ్బు 2.4 శాతంగా ఉన్నది. అదనపు కిరాణా వ్యయం వినియోగాన్ని పెంపొందిస్తుంది. అయితే దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ పెరుగుదల ప్రభావాన్ని అత్యుక్తులతో చెప్పడం సబబేనా? జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు ఆదా అయ్యే రూ.2,00,000 కోట్లు పూర్తిగా వినియోగంలోకి వెళ్లుతుందా? వెళ్లదు. అధికారిక సమాచారం ప్రకారం కుటుంబ రుణాల మొత్తం పరిమాణం జీడీపీలో 40 శాతానికి పెరిగింది. కుటుంబ పొదుపుల మొత్తం జీడీపీలో 18.1 శాతానికి పడిపోయింది. ఈ కారణంగా ఆదా అయ్యే జీఎస్టీ ‘డబ్బు’లో కొంత రుణాలు తీర్చుకోవడానికి, మరి కొంత పొదుపులు పెంచుకోవడానికి వినియోగమవుతుంది జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగ వ్యయం పెరుగుతుందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే అది వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి ఆవృతిని వేగవంతమూ, సమృద్ధమూ చేసేందుకు దోహదపడుతుందా? సర్కారీ%-%ఆర్థికవేత్తలు మాత్రమే ఈ ప్రశ్నకు సానుకూలంగా ప్రతిస్పందిస్తున్నారు. ఇతర ఆర్థికవేత్తలు సంభావ్య సానుకూలతలను సంశయిస్తున్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంపై ఆర్థిక మంత్రిత్వశాఖ, రిజర్వ్ బ్యాంక్ సంపూర్ణ ఏకీభావంతో ఉన్నాయి. జూన్ 19, 2025న ఆర్థిక మంత్రిత్వశాఖ సంప్రతింపుల కమిటీ పరిశీలనకు నివేదించిన ఒక పత్రంలో మొదటి రెండు పేజీలలోనే ఈ శీర్షికలు ఉన్నాయి: ‘ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరిగిన అనిశ్చితిబీ మందగించిన ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులు’. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సజావుగా, సుదృఢంగా ఉన్నది. అయినా ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కఠిన సంస్కరణలను అమలుపరిచేందుకు సుముఖంగా లేరు. నిజం చెప్పాలంటే వాటిని అమలుపరచగల పరిస్థితి కూడా లేదు. ‘జీవన సౌలభ్యం’, (ఒక వ్యక్తి లేదా సమాజం జీవన స్థితిగతుల నాణ్యతను సూచించే భావన. ఆర్థిక అవకాశాలు, విద్యా వైద్య వసతులు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్వచ్ఛత మొదలైన అంశాల ప్రాతిపదికన జీవన సౌలభ్య స్థాయిని నిర్ధారిస్తారు) ‘వ్యాపార సౌలభ్యం’ (ఒక దేశంలో లేదా ప్రాంతంలో వ్యాపారం ప్రారంభించడం, నిర్వహించడం, నియమ నిబంధనలు పాటించడం ఎంత సులభంగా ఉందో తెలిపే సూచిక ఇది) గురించి ప్రధాన మంత్రి చక్కగా మాట్లాడుతున్నారు. అయితే మాటలతో అవి సిద్ధిస్తాయా? కఠిన సంస్కరణలను అమలుపరిచి తీరాల్సిందే.

# ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం.. జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు.ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

# వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు




గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

**ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?**

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శు ద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

# విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?



28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఖూా% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని

# వాహనదారులకు షాక్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. ఈ తప్పు చేస్తే రూ.25 వేల జరిమానా..?



ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి.. భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు అతిపెద్ద కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమే. ప్రజలు అతివేగంతో నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడటం, హెల్మెట్ ధరించకపోవడం లేదా మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పులు చేస్తారు. వీటిపై ప్రభుత్వం భారీ జరిమానాలు విధిస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి తప్పు చేయడం వల్ల మీకు భారీగా నష్టం వాటిల్లుతుంది.

**తాగి వాహనం నడపడం ఖరీదైనది:**

కొత్త నిబంధనల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, మొదటిసారి రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అదే వ్యక్తి మళ్ళీ అదే తప్పు చేస్తే జరిమానా రూ.15,000 వరకు ఉండవచ్చు. జైలు శిక్ష 2 సంవత్సరాల వరకు పెరగవచ్చు.

**ఇప్పుడు రెడ్ లైట్ దాటితే రూ. 5000 జరిమానా:**

మీరు సిగ్నల్‌ను క్రాస్ చేసినట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకు మీరు రూ. 5,000 చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ జరిమానా రూ. 500 మాత్రమే.గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తులం ధర ఎంతో తెలుసా..? భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతంటే డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే షాకవుతారు అతి వేగంగా నడిపితే..

**అదనపు లగేజీని తీసుకెళ్తే భారీ జరిమానాలు:**

నిర్దేశించిన వేగం కంటే వేగంగా వాహనం నడిపితే రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ట్రక్కు లేదా వాణిజ్య వాహనం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ వస్తువులను తీసుకువెళితే రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధించబడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. ఇప్పుడు మీరు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే మీరు రూ. 5,000 జరిమానా చెల్లించాలి. అయితే మీకు డిజిలాకర్ లేదా ఎంపరివాహన్ యాప్‌లో చెల్లుబాటు అయ్యే డీఎల్ ఉన్న సరిపోతుంది. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకుంటే జరిమానా: వాహనం నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి పియుసి సర్టిఫికేట్ తప్పనిసరి. మీ దగ్గర అది లేకపోతే, మీకు రూ. 10,000 జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. దీనితో పాటు సమాజ సేవను కూడా ఆదేశించవచ్చు.

**సీట్ బెల్ట్ పెట్టుకోనందుకు చలాన్:**

ఇప్పుడు డ్రైవర్ మాత్రమే కాదు, కారులోని ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా విధించబడుతుంది. బైక్‌పై ముగ్గురు ప్రయాణించినా జరిమానా: ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నట్లు తేలితే, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా.. గతంలో హెల్మెట్ ధరించకపోతే రూ.100 జరిమానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1,000కి పెంచారు. అలాగే, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను కూడా 3 నెలల పాటు సస్పెండ్ చేయవచ్చు.

**మైనర్ వాహనం నడిపితే కఠిన శిక్ష:**

మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు రూ.25,000 జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీనితో పాటు ఆ వాహనం రిజిస్ట్రేషన్ 1 సంవత్సరం పాటు రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు డ్రైవింగ్ లైసెన్స్ లభించదు.మొబైల్ వాడకంపై కఠినతరం:

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ఇప్పుడు మరింత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దీని వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా రెట్లు పెరుగుతాయి. అందుకే దీనికి రూ.5,000 వరకు జరిమానా విధించవచ్చు.

# గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!
















మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.

ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది.


# ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయింటెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడక్ట్స్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్ ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువవల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్ల స్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది. అలాగే ఈ బైక్ 252 కి.మీ. మైలేజ్ అందిస్తుంది.

# ఔషధానికి ఏఐ దన్ను

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పలూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను




అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

# మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్



మంచి కంటెంట్ తో వస్తే ఆడియెన్స్ ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తారని చాలాసార్లు నిరూపితమైంది. ఇక స్ట్రాంగ్ కంటెంట్ తో వచ్చిన తేజా సజ్జా మిరాయ్ తో బాక్సాఫీస్ దగ్గర దుమ్ము రేపుతున్నాడు. సెన్సేషనల్ కలెక్షన్స్‌తో ప్రతి చోటా మాస్ హంగామా చేస్తూ తెలుగు సినిమా వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ సినిమా ఆదివారం, సోమవారం నాటికే లాభాల బాటలోకి చేరనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. థియేటర్లలో ఫ్యామిలీస్, యూత్, సీనియర్స్ ఇలా అన్ని వయసుల ప్రేక్షకులు వస్తుండటమే కాకుండా, షోలు ఫుల్ హౌస్ అవుతున్నాయి. అడ్వెంచర్, మైథాలజీ, హిస్టరీ అంశాలతో చూపించిన విజువల్స్, స్టోరీటెల్లింగ్ అద్భుతమైన రెస్పాన్స్‌ని తెచ్చాయి. మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. మొదటి రోజు రూ.27.20 కోట్ల కలెక్షన్ సాధించిన ఈ సినిమా, రెండో రోజు మరింత పెరిగింది. ఇక ఆదివారం బుకింగ్స్ చూస్తుంటే, ఇది సినిమా కోసం బిగ్గెస్ట్ డే అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి జోరు కొనసాగితే వచ్చే వారం లోపలే భారీ రికార్డులు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రత్యేకంగా నార్త్ అమెరికాలో సినిమా అద్భుతమైన ట్రెండ్ చూపిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే మిలియన్ డాలర్ క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మిరాయ్ అక్కడ 1.30 మిలియన్ కలెక్షన్ సాధించింది. అక్కడి వరకు చూస్తే ఇప్పటికే ప్రాఫిట్స్‌లోకి వెళ్ళింది. ఇంత చిన్న వయసులో ఉన్న హీరోకి ఇలాంటి ఫీట్ రావడం అరుదు. ఇది తేజా సజ్జా మార్కెట్ పాన్ ఇండియా స్థాయిలో ఎలా పెరుగుతుందో కూడా సూచిస్తోంది. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విజన్ మీద నమ్మకం ఉంచిన తేజ, ఎలాంటి రాజీ పడని ప్రొడక్షన్‌తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ రిస్క్ తీసుకోవడం ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద ఫలితమిచ్చింది. భారీ బడ్జెట్ కాకపోయినా, కంటెంట్‌పై నమ్మకం పెట్టుకుని తీసిన ఈ సినిమా లాంగ్ రన్‌లో మరింత లాభాలను రాబట్టనుంది. ట్రేడ్ వర్గాలు కూడా ఇది లాభాల బాటలో కేవలం స్టార్ట్ మాత్రమే అంటున్నాయి. మొత్తానికి, మిరాయ్ సినిమా మొదటి రెండు రోజుల్లోనే అందించిన రికార్డులు, కలెక్షన్లు, ట్రెండ్ కలిపి ఇది ఒక పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలబడబోతోందని చెబుతున్నాయి.

# బోల్డ్ స్టెప్ తీసుకోబోతున్న అమీర్ ఖాన్.. పే-పర్-వ్యూ పై అంత నమ్మకం ఏంటి సామీ!



బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ సినిమాల విషయంలో చాలా పర్ఫెక్ట్ గా ఉంటారు.ఇప్పటివరకు ఈయన ఖాతాలో ఉన్న రికార్డుని ఎవరూ చెరపలేకపోయారు కూడా. అలా 'దంగల్' మూవీతో రూ.2000 కోట్ల కలెక్షన్లను సాధించి బాక్సాఫీస్ ని షేక్ చేసిన అమీర్ ఖాన్.. తన సినిమాల విషయంలో అప్పుడప్పుడు తీసుకునే నిర్ణయాలు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటాయి. అలా అమీర్ ఖాన్ ఈ ఏడాది నటించిన 'సితారే జమీన్ పర్ ' మూవీని థియేటర్లలో విడుదల చే శా క్ . . యూట్యూబ్లో విడుదల చేయాలనే ఒక షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు.అయితే చాలామంది హీరోల సినిమాలు థియేటర్లలో విడుదలయ్యాక ఓటీటీ ప్లాట్ఫామ్స్ లో విడుదలవుతాయి.కానీ సితారే జమీన్ పర్ మూవీని మాత్రం అమీర్ ఖాన్ ఓటీటీ ఫ్లాట్ ఫాం కి కాకుండా యూట్యూబ్లో విడుదల చేసి సక్సెస్ అయ్యారు.

ఇక సితారే జమీన్ పర్ మూవీకి కోట్లు ఇవ్వడానికి ఓటీటీ ప్లాట్ఫామ్స్ ముందుకి వచ్చినప్పటికీ ఆ పద్ధతిలో పోకుండా సరికొత్త నిర్ణయాన్ని తీసుకొని యూట్యూబ్ లో పే - పర్ - వ్యూ మోడల్ ని ఎంచుకున్నాడు. అయితే తాజా ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ పే-పర్- వ్యూ అనే ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. "నేను చేసిన సితారే జమీన్ పర్ మూవీని యూట్యూబ్లో చూడడం కోసం 100 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఒక యూజర్ ఈ సినిమాకి 100 రూపాయలు పెట్టి సినిమా చూడడం ప్రారంభిస్తే..

48 గంటల వరకు యూట్యూబ్లో ఈ సినిమా అందుబాటులో ఉంటుంది. 48 గంటలు ముగిశాక ఈ సినిమాని చూడాలంటే మళ్ళీ డబ్బులు చెల్లించాల్సిందే.. అయితే పే-పర్- వ్యూ మోడల్ అనేది ఇప్పుడు జనాల్లోకి ఎక్కువగా వెళ్లకపోయినప్పటికీ.. మెల్లిమెల్లిగా ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో కొనసాగుతుంది.. దీనివల్ల మనం ఎక్కువగా డబ్బులు ఆశించలేము.. అయితే పే-పర్- వ్యూ మోడల్ ని ఓ సినిమా కోసం ఎంచుకుంటే.. ఆ సినిమా ఉదాహరణకు %౩% మొత్తాన్ని వసూలు చేస్తే..

మనం 20%౩% వసూలు చేస్తున్నాం. ఇది ఒక మంచి విషయమే అయినప్పటికీ ఓటీటీ ప్లాట్ఫారం ద్వారా సంపాదించే సంప్రదాయ మార్గంతో పోల్చినట్లయితే మనం ఎక్కువ ఆదాయాన్ని సంపాదించలేము.. కానీ పే - పర్ - వ్యూ మోడల్ ద్వారా ఆదాయం ఎక్కువగా వస్తుంది.. కానీ ఈ మోడల్ ఓటిటి ప్లాట్ఫారంలో అందించినంత వేగంగా డబ్బును అందించలేదు..

పే-పర్-వ్యూ మోడల్ ద్వారా ఒక సినిమాని.. అందులో ఉండే కంటెంట్ అలాగే స్టార్ విలువను బట్టి యూట్యూబ్లో %౩% మొత్తానికి అమ్ముడు అవుతాయి. కానీ ఈ పే-పర్- వ్యూ మోడల్ లో ఒకేసారి ఎక్కువ డబ్బు రాదు. ఇది ఎక్కువ రోజులు పని చేసే నెమ్మది గల ప్రక్రియ..

అలాగే ఓటీటీ ఫ్లాట్ ఫాం ద్వారా వచ్చే ఒత్తిడి లాంటి పరిస్థితులకు లొంగిపోకుండా ఈ యూట్యూబ్ ద్వారా మనకంటూ ఒక ప్రత్యేకమైన స్పేస్ సంపాదించుకోవాలనేదే నా ఉద్దేశం. అందుకే నేను ఈ పే-పర్-వ్యూ మోడల్ ని ఎంచుకున్నాను" అంటూ అమీర్ ఖాన్ చెప్పుకొచ్చారు.. అయితే అమీర్ ఖాన్ ఈ పద్ధతిని ఎంచుకోవడానికి కారణం గతంలో ఆయన సినిమాల హక్కులను ఓటీటీకి అమ్మాక సినిమా విషయంలో పూర్తిగా స్వేచ్ఛ కోల్పోతాడు. అందుకోసమే ఇలా ఆదాయం అనేది ఎక్కువ రోజులకు వచ్చినా చాలు కానీ స్థిరమైన ఆదాయాన్ని సృష్టించాలి అనే ఉద్దేశంతో ఈ ఆలోచన తీసుకున్నట్టు

# అనుభవాలు విలువైనవి.. ఆ పాత్రలపై కీలక కామెంట్స్!



బాలీవుడ్ నటి విద్యాబాలన్..ఈ పేరు చెప్పగానే అందరికీ డర్టీ పిక్చర్, కహాని,షేర్నీ వంటి కొన్ని సినిమాలు కళ్ళ ముందు మెదులుతాయి. సినిమాల్లోకి హీరోయిన్ గా ఎవరైనా ఎంట్రీ ఇవ్వవచ్చు. కానీ ప్రజల మనసు గెలిచిన వాళ్ళే ఇండస్ట్రీలో ఎక్కువ కాలం నిలుస్తారు.అలాంటి వారిలో విద్యాబాలన్ కూడా ఒకరు. విద్యాబాలన్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయినా కూడా ఇంకా చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా గడుపుతోంది.అయితే అలాంటి విద్యాబాలన్ సినిమాల్లోకి వచ్చాక ఎన్ని ఇబ్బందులు పడిందో.. ఎలాంటి కష్టాన్ని అనుభవించిందో.. 20 ఏళ్ల జర్నీలో ఆమె ఎదుర్కొన్న ఆటుపోట్లు ఏంటి ?అనేది ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.. వారి మాటలు విని శరీరాన్ని కష్టపెట్టాను.. విద్యాబాలన్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయిన నేపథ్యంలో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను నా 26 ఏళ్ల వయసులో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాను. అలా మొదటి సినిమా పరిణీత విడుదలయ్యాక.. నా కెరియర్ మొత్తం మారిపోయింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలామంది నా బరువు తగ్గించుకోమని సలహాలు ఇచ్చారు. వాళ్ల కారణంగా నా శరీరాన్ని చాలా కష్టపెట్టాను కూడా. కానీ ఆ తర్వాత అసలు నిజం గ్రహించి ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఎవరెన్ని చెప్పినా నేను నాలా ఉండాలని ఫిక్స్ అయ్యాను. ఆయన రాకతో జీవితం మొత్తం మారిపోయింది.. అలా సిద్ధార్థ్ కపూర్ నా జీవితంలోకి ఎంట్రీ ఇచ్చాక నా లైఫ్ మొత్తం చేంజ్ అయిపోయింది. ఎందుకంటే అప్పటినుండి నన్ను నేను ప్రేమించుకోవడం మొదలుపెట్టాను.మనల్ని మనం ప్రేమించుకుంటే ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోనవసరం లేదు. సినిమాల్లోకి రావాలంటే బ్యాగ్రౌండ్ ఉండాలి.ద

కానీ నేను ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే వచ్చాను. కేవలం నటన మీద ఉన్న ఇంట్రెస్ట్ తోనే ఇప్పటివరకు కొనసాగుతున్నాను. అలాగే లేడీ ఓరియంటెడ్ సినిమాలకు నన్ను కేరాఫ్ అడ్రస్ అంటే చాలా బాగా ఆస్వాదిస్తాను. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా ఇబ్బందులు పడ్డాను. కానీ అన్నింటినీ ఓర్చుకొని ముందుకు అడుగులు వేసా. మా అమ్మ ప్రతిసారి నా ప్రవర్తన చూసి నువ్వు నీ వయసు కంటే ఎక్కువ మెచ్యూర్డ్ గా ఉన్నావని పొగుడుతుంది. కానీ నేను దేన్ని కూడా సీరియస్ గా తీసుకోను. మీరు మీలా ఉండండి.. పా మూవీలో అమితాబ్ బచ్చన్ కి తల్లిగా చేయమని డైరెక్టర్ చెప్పినప్పుడు కాస్త ఆలోచనలో పడ్డా. చాలామంది నా సన్నిహితులు నువ్వు తల్లి క్యారెక్టర్ చేస్తే నీ కెరీర్ ముగిసిపోతుందని హెచ్చరించారు.కానీ నేను మాత్రం నా మనసు చెప్పిందే విని ఆ సినిమాలో అమితాబ్ కి తల్లిగా నటించాను. నా ఈ 20 ఏళ్ల సినీ జర్నీలో కొత్తగా వచ్చే వారికి ఒకే ఒక్క సలహా ఇస్తాను.ఎవరైనా సరే మీలా మీరు ఉండండి. ఒకరు చెప్పారని మీ వ్యక్తిత్వాన్ని మార్చుకోకండి. ఒకవేళ మీ లైఫ్ లో ఏదైనా ఊహించనట్టు జరగకపోయినా కూడా దాన్ని స్వీకరించండి. ఎందుకంటే అది ఒక గుణపాఠంగా నేర్చుకోండి. మీలో ఉన్న బెస్ట్ ఏంటి? అనేది మీకు మాత్రమే తెలుసు" అంటూ విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. విద్యాబాలన్ సినిమాలు..

ఇక విద్యాబాలన్ మొదట సౌత్ సినిమాల ద్వారానే ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వాల్సింది. అలా మోహన్ లాల్ తో ప్రకటించిన 'చక్రం' మూవీలో హీరోయిన్ గా తీసుకొని ఆ తర్వాత అర్ధాంతరంగా తీసేసారు. ఇక మరో సినిమాలో కూడా అలాగే విద్యాబాలన్ ని పక్కన పెట్టడంతో చాలామంది ఆమెపై ఐరన్ లెగ్ అనే ముద్ర వేశారు. కానీ పరిణీత సినిమా విడుదలయ్యాక విద్యాబాలన్ ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ అయిపోయింది.

# బెల్లంకొండ 'కిష్కింధపురి'.. ఫస్ట్ డే కన్నా ఎక్కువగా..

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లీడ్ రోల్ లో నటించిన కిష్కింధ పురి మూవీ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హారర్ జోనర్ లో రూపొందిన ఆ సినిమా, సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుని.. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తోంది. తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించిన కిష్కింధ పురి మూవీ.. రెండో రోజు దూకుడు పెంచింది. ఫస్ట్ డే కన్నా ఎక్కువ వసూళ్లను సొంతం చేసుకుంది. శనివారం అద్భుతమైన వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద అత్యుత్తమ రోజుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా అనేక కేంద్రాల్లో సినిమా హౌస్ ఫుల్స్ ను నమోదు చేసింది. ద

అయితే ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్ బుక్ మై షోలో తొలి రోజుకు గాను 50 వేల టికెట్స్ అమ్ముడయ్యాయి. అదే శనివారం, 75 వేల టిక్కెట్లు అమ్ముడవ్వడం గమనార్హం. దీంతో సినిమాపై ప్రేక్షకులలో ఆసక్తి పెరుగుతోందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఈ రోజు ఆదివారం కావడంతో మరిన్ని వసూళ్లు రాబట్టనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో మూవీ బ్రేక్ ఈవెన్ కూడా సండే కంప్లీట్ అయిపోయేటట్లు కనిపిస్తోంది. నాన్- థియేట్రికల్ డీల్స్ బాగానే జరిగినట్లు టాక్ వినిపించింది. థియేట్రికల్ టార్గెట్ ఎక్కువేం కాదని ప్రచారం జరిగింది. ఇప్పుడు సినిమా బ్రేక్ ఈవెన్ ను పూర్తి చేసుకునేందుకు సిద్ధమైందని సమాచారం. లాభాలు కూడా సాలిడ్ గానే రానున్నాయని టాక్. అయితే బెల్లంకొండ మాస్ ఫుల్ యాక్షన్, ఆసక్తికరమైన కథాంశం, ఉన్నతమైన సాంకేతిక విలువలు ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తున్నాయని చెప్పాలి.

కిష్కింధ పురి విడుదలకు ముందు.. ఆ తర్వాత కూడా సాయి శ్రీనివాస్ పెట్టిన ఎఫర్ట్స్ కూడా ప్రేక్షకులను రప్పిస్తున్నాయని చెప్పవచ్చు. మూవీని తనదైన శైలిలో ప్రమోట్ చేస్తున్నారు. ఇక సినిమా విషయానికొస్తే..

చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించగా, షైన్ స్క్రీన్ పతాకం మీద సాహు గారపాటి గ్రాండ్ గా చిత్రాన్ని రూపొందించారు. సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించారు. చైతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందించారు. మరి కిష్కింధ పురి మూవీని మీరు చూశారా? మీకెలా అనిపించింది?




# టాలీవుడ్ ట్రిపుల్ ధమాకా.. ఎన్నాళ్లకెన్నాళ్లకు సక్సెస్ రేట్





సక్సెస్ రేట్ అంతకంతకూ పడిపోతున్న ఫిలిం ఇండస్ట్రీలో నెలకో నిఖార్సయిన హిట్ రావడం కూడా గగనం అయిపోయింది. సంవత్సరం మొత్తం సగటు తీస్తే సక్సెస్ రేట్ ఐదారు శాతం కూడా ఉండని పరిస్థితి కనిపిస్తోంది. వారం వారం సగటున రెండు మూడు సినిమాలు రిలీజవుతూనే ఉంటాయి. కానీ వాటిలో ఒక్కటీ విజయవంతం కాదు. ఆగస్టు నెలలో రెండంకెల సంఖ్యలో సినిమాలు రిలీజ్ కాగా.. ఒక్కటీ సక్సెస్ కాలేదు. ఇలాంటి టైంలో వారం వ్యవధిలో మూడు సినిమాలు విజయవంతం కావడం.. ఒకే సమయంలో అవి హౌస్ ఫుల్స్‌తో రన్ అవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత వారం వచ్చిన 'లిటిల్ హార్ట్స్' తొలి రోజు నుంచే హౌస్ ఫుల్స్‌తో రన్ అయింది. వీకెండ్లో ఎవ్వరూ ఊహించని స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రం రెండో వారంలో కూడా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ వారం 'మిరాయ్' మంచి హైప్‌తో రిలీజైంది. దాన్ని నిలబెట్టుకుంటూ బ్లాక్ బస్టర్ దిశగా అడుగులేస్తోంది. శనివారం సాయంత్రం ఈ సినిమాకు టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఆదివారం కూడా రాంపేజ్‌ను కొనసాగిస్తోంది 'మిరాయ్'. దీంతో పాటుగా రిలీజై కొంచెం డివైడ్ టాక్ తెచ్చుకుని 'కిష్కింధపురి' సైతం బాగానే ఆడుతోంది. శనివారం ఈ సినిమాకు కూడా హౌస్ ఫుల్స్ పడ్డాయి. ఆదివారం కూడా పరిస్థితి ఆశాజనకంగా ఉంది. షోలన్నీ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉన్నాయి. ఈ రెండు చిత్రాల నుంచి గట్టి పోటీ ఉన్నా కూడా 'లిటిల్ హార్ట్స్' బాగానే ప్రభావం చూపిస్తోంది. షోలు తగ్గినప్పటికీ..

ఆక్యుపెన్సీలు చాలా బాగున్నాయి. ఇలా ఒకే సమయంలో మూడు తెలుగు చిత్రాలు సక్సెస్ ఫుల్‌గా రన్ అవడం.. చివరగా గత ఏడాది దీపావళికి చూశాం. ఆ సీజన్లో రిలీజైన 'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్' చాలా బాగా ఆడాయి. మూడూ హిట్టయ్యాయి. అంతకుముందు ఇలాంటి పరిస్థితి 2022లో చూశాం.

ఆ ఏడాది ఆగస్టులో 'సీతారామం', 'బింబిసార', 'కార్తికేయ-2' బ్లాక్ బస్టర్ సక్సెస్ చూశాయి. ఒకే సమయంలో హౌస్ ఫుల్స్‌తో రన్ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ మిరాయ్, కిష్కింధపురి, లిటిల్ హార్ట్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ ఏడాది కళ తప్పిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఇది గొప్ప ఉపశమనమే.

# ప్యారడైజ్ గుట్టు విప్పిన మంచు అక్క..!



: నాని నటిస్తున్న ప్యారడైజ్ సినిమా సెట్స్ మీద ఉంది. దసరా తర్వాత శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. ఇప్పటికే జడల్ క్యారెక్టర్ ని ఇంట్రడ్యూస్ చేస్తూ వదిలిన టీజర్ అదిరిపోయింది. ప్యారడైజ్ సినిమా తో నాని మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు. నాని ఈ సినిమాలో డిఫరెంట్ రోల్స్ లో కనిపిస్తారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో విలన్ గా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారని టాక్. ఐతే ఇప్పటివరకు చిత్ర యూనిట్ ఆ విషయాన్ని రివీల్ చేయలేదు. నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు.. లేటెస్ట్ గా మంచు లక్ష్మి ఒక సినిమా ఈవెంట్ లో పాల్గొన్నారు. అక్కడ ఆమె నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటిస్తున్న విషయాన్ని రివీల్ చేశారు. అఫీషియల్ గా చెప్పారో లేదో నాకు తెలియదు కానీ ఆ సినిమా కోసం నాన్న చాలా వర్క్ అవుట్ చేస్తున్నారని అన్నారు. అంతేకాదు యాక్టింగ్ లో ఎప్పటికీ ఆయన తనని ఇన్ స్పైర్ చేస్తూనే ఉంటారని చెప్పుకొచ్చింది మంచు లక్ష్మి. మొత్తానికి ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటించడం పక్కా అని తేలింది. ఒకప్పుడు కలెక్షన్ కింగ్ గా తన మార్క్ సినిమాలు చేస్తూ వచ్చారు మోహన్ బాబు. సోలో సినిమాలు మానేసి తనయులిద్దరినీ హీరోలుగా చేశాడు. ఐతే అడపాదడపా స్పెషల్ రోల్స్ చేస్తూ వస్తున్నాడు మోహన్ బాబు. రీసెంట్ గా ఆయన కన్నప్పలో నటించారు. నెక్స్ట్ ది ప్యారడైజ్ లో తన విలనిజంతో అదరగొట్టబోతున్నారు. మంచు వారమ్మాయి మంచు లక్ష్మి.. మేకర్స్ మోహన్ బాబు ఫస్ట్ లుక్ తో ది ప్యారడైజ్ సినిమా బిగ్ థింగ్ ని రివీల్ చేయాలని అనుకున్నారు. కానీ ఈలోగా మంచు వారమ్మాయి మంచు లక్ష్మి ఈ విషయాన్ని లీక్ చేసింది. తప్పకుండా నాని వర్సెస్ మోహన్ బాబు ఈ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని తెలుస్తుంది. ది ప్యారడైజ్ సినిమా 1980 బ్యాక్ డ్రాప్ లో హైదరాబాద్ లో జరిగిన కథతో వస్తుందట. ఈ సినిమాలో నాని సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఇంకా తెలియలేదు. దసరా తర్వాత శ్రీకాంత్ నాని ఈసారి దానికి మించి రికార్డులు షురూ చేయాలని ఫిక్స్ అయ్యారు. నాని ప్యారడైజ్ సినిమాలో ఇంకా చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయట. సినిమా టీజర్ తోనే రా అండ్ రస్టిక్ అటెంప్ట్ అని ఇంపాక్ట్ చూపించగా సినిమా వేరే లెవెల్ ఉండేలా చేస్తారని అంటున్నారు.

# పెద్ది ఫస్ట్ సింగిల్ కు భలే ప్లాన్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పెద్ది. గేమ్ ఛేంజర్ సినిమా భారీ అంచనాలతో రిలీజై బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్ది సినిమాను బుచ్చిబాబు నెక్స్ట్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారని ఇప్పటికే చాలా మంది చెప్పుకుంటూ వచ్చారు. పెద్ది.. 50% షూటింగ్ పూర్తి ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా ఆల్రెడీ పెద్ది సినిమా 50% షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా స్టూడియోలో పెద్ది మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ తో కలిసి రామ్ చరణ్, బుచ్చిబాబు షేర్ చేసిన ఓ ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అయిన విషయం తెలిసిందే. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రాబోతుందని వారు ఆ పోస్ట్ లో రాసుకురాగా ఇప్పుడా సాంగ్ కు డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఆ రోజే! పెద్ది ఫస్ట్ సింగిల్ ను దసరా పండుగ సందర్భంగా రిలీజ్ చేయనున్నారని, కానీ ఆ సాంగ్ అనౌన్స్‌మెంట్ ను మాత్రం సెప్టెంబర్ 28న ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే యాదృచ్ఛికంగా అదే రోజు రామ్ చరణ్ హీరోగా సినీ రంగ ప్రవేశం చేశారు. రామ్ చరణ్ మొదటి సినిమా చిరుత ఆ రోజే రిలీజైంది. చరణ్ సినీ ప్రస్థానానికి 18 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా పెద్ది ఫస్ట్ సింగిల్ అప్డేట్ ను మేకర్స్ ప్లాన్ చేశారని అంటున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది రిలీజ్ అదే నిజమైతే, మెగా ఫ్యాన్స్ కు ఈ సారి దసరాకు డబుల్ ధమాకా అందినట్టే అవుతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గేమ్ ఛేంజర్ లోటును కూడా పెద్ది భర్తీ చేస్తుందని ఫ్యాన్స్ ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710